నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 16, మార్చి 2026 | 16 పేజీలు




# తుక్కాపురంలో విషాద ఘటన

మతిస్థిమితం సరిగా లేక ఇద్దరు పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నం

కూతురు దారుణ హత్య..

త్రుటిలో తప్పించుకున్న కుమారుడు

ఉరి వేసుకున్న తల్లి..

విషమ పరిస్థితిలో హైదరాబాద్‌కు తరలింపు

2లో...

# ఎండుతున్న..వరి

## అడుగంటుతున్న భూగర్భ జలాలు

వాతావరణంలో మార్పుతో తెగుళ్ల బారిన వరిపైర్లు

పొట్ట దశలో ఉన్న వరి

అందని ఎస్సారెస్పీ నీరు

ఆందోళనలో అన్నదాత

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఈసారి ఫిబ్రవరి మొదటి వారం నుండే ఎండల తీవ్రత పెరిగింది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వాతావరణం లో కూడా మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పగటి వేళ్లలో ఉష్ణోగ్రతలు పెరగడం రాత్రి సమయాల్లో వాతావరణం చల్లగా ఉండటం, తెల్లవారుజామున మంచు కురుస్తుంది. ఈ వాతావరణ ప్రభావం వరి పైర్ల పై చూపుతు న్నాయి. ఒకవైపు వాతావరణం లో మార్పు మరోవైపు భూగర్భ నీటిమట్టం అడుగంటడం, విద్యుత్ సమస్య కూడా పలుచోట్ల రైతులను వెంటాడటం కారణంగా పొట్ట దశలో ఉన్న పొలాలు ఎండిపోతున్నాయి. తెగుళ్లు సోకుతున్న కారణంగా నివారణకు చర్యలు తీసుకోవడంతో పెట్టుబడి కూడా పెరుగుతుం దని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాము పొడ, అగ్గి తెగులు, బూజు తెగులు తదితర తెగుళ్ల వరి పొలాలను వెంటాడుతున్నాయి.

2లో..



క్షేత్రస్థాయిలో వాటి నివారణకు రైతులు తీసుకోవాల్సిన చర్యలన్నీ చేపట్టారు. ఈ యాసంగి సీజన్లో జిల్లాలో 4.86 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. వరి 4.82 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించినప్పుడు నీటి వనరులు సమృద్ధిగా ఉన్నాయి. వ్యవసాయ బావులు, బోర్లు, చెరువుల్లో నీరు ఆశాజనకంగా ఉంది. ప్రాజెక్టుల్లో కూడా నీరు సమృద్ధిగా ఉంది. ఫిబ్రవరిలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడం భూగర్భ నీటిమట్టం క్రమక్రమంగా

## కనిపించని కండ్లల్లో వెలుగులు నింపిన మహానుభావుడు....

# రాజన్న



తన ప్రాంత ప్రజల ఆరోగ్యంలో... మరో ముందడుగు..

ఒకవైపు ఉచిత వైద్య శిబిరాలు..

మరోవైపు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ..

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవ కార్యక్రమాలు ..

సాంకేతికత నైపుణ్యం కలిగిన మినీ మొబైల్ హాస్పిటల్ ప్రారంభం



2లో..

మునుగోడు మార్చి 15 ప్రభాతవార్త

విపత్కర పరిస్థితుల్లో కూడా తన వెంటే ఉండి.. మేమున్నామంటూ ధైర్యం చెప్పి.. ఇంతటి గొప్ప స్థాయిలో నన్ను నిలబెట్టిన నా మునుగోడు నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే దృఢ సంకల్పంతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి

# రక్తమోడిన రహదారులు

ఐదుగురు మృతి

8మందికి గాయాలు

నాంపల్లి మండలంలో ముగ్గురు, వలిగొండలో ఇద్దరు మృతి



రెండు వేరు వేరు ఘటనల్లో మొత్తం ఐదుగురు మృతి చెందగా, 8 మందికి గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. అరూరు గ్రామ శివారు తొర్రూరు రోడ్డుపై లారీ, బైక్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ హైదరాబాద్ హైవే పై దేవత్ పల్లి గేటు సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మండల పరిధిలోని రేఖ్యా తాండ గ్రామపంచాయతీలో లోని వస్త్రంతాండా పరిధిలో ఇటుక లోడుతో కొండమల్లేపల్లి నుండి లారీ మల్లేపల్లి నుండి హైదరాబాదుకు వెలుతుండగా వస్త్రం తండా సమీపంలో 12 మంది ప్యాసింజర్ తో చింతపల్లికి వెళ్తున్న ఆటోను వెనక నుండి వచ్చిన లారీ ఢీ కొట్టింది. చింతపల్లి మండలం కోర్ర మాన్ సింగ్ తండాకు కు చెందిన ఆటో డ్రైవర్ కోర్ర భద్ర(57) , బీహార్ రాష్టానికి చెందిన సంతోష్ ఖలీఫా(40) ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లాకు చెందిన బండారు ఇషాక్ (55) లు స్పాట్లోనే మృతిచెందారు. ఆటోలో ప్రయాణిస్తు తీవ్ర గాయాలైన 8 మందిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

2లో...




## ఎండల తీవ్రతకు...
## ఎండుతున్న వరి పొలాలు

మొదటి పేజీ తరువాయి..

అడుగంటుతున్న నేపథ్యంలో పొలాలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొంది. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్, మూసి ఆయకట్టుతోపాటు ఎస్సారెస్పీ రెండో దశకు నీటిని విడుదల చేశారు. రైతులు వరికే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఆరుతడి పంటలు అంతగా సాగు చేయలేదు. ఇది ఇలా ఉండగా వ్యవసాయానికి కరెంటు సమస్య కూడా తోడైంది. విద్యుత్ వినియోగం పెరగడంతో ఓవర్ లోడ్ సమస్యతో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయి. తరచుగా ఫీజులు కూడా కొట్టేస్తున్నాయి. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో అంతరాయము ఏర్పడుతుంది. కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసే లోపు సమయం తీసుకోవడంతో వరి పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. భూగర్భ నీటిమట్టం అడుగంటటంతో పొద్దస్తమానం వ్యవసాయ బావులు, బోర్ల వద్ద రైతులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దఫాల వారీగా మోటార్లను ఆన్ చేసి నీటిని వరి పొలాలకు మళ్లిస్తున్నారు. ఎక్కువ ఎకరాలు సాగుచేసిన రైతుల వరి పొలాలు నీటితో తడవని పరిస్థితి నెలకొంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వరి పొలాలకు నిరంధక ఎండిపోయి దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలోని ఎస్సారెస్పీ కింద వరి పొలాలు ఎండిపోతున్నాయి. ఎస్సారెస్పీ నీరు మేజర్ కాలువలను కూడా దాటలేని పరిస్థితి ఉండడంతో రైతులు నష్టపోతున్నారు. గోదావరి జలాల విడుదలలో ఆలస్యం కారణంగా పంటలు ఎండిపోతున్నాయని వెంటనే సరిపడా నీళ్లు విడుదల చేయాలని ఆత్మకూరు ఎస్ మండలం రైతులు మండలంలోని రామోజీ తండా వద్ద ఈనెల 11న ఆందోళన చేపట్టారు. ఎస్సారెస్పీ 22ఎల్ కాలువ వద్ద ఏపూరు ప్రధాన రహదారిపై ఎనిమిది గ్రామాలకు చెందిన రైతులు రెండు గంటల పాటు రాస్తారోకో చేశారు. చివరి భూముల పరిస్థితి అటు ఉంచితే కాలువల పక్కనే ఉన్న పంట పొలాలకు కూడా నీరందని పరిస్థితి నెలకొందని దీంతో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు వారాలకు ఒక్కసారైనా నీరు రావడంలేదని రైతులు ఆందోళన చేశారు. పోలీసుల జోక్యంతో ఆందోళన విరమించారు. ఆత్మకూర్ ఎస్ మండలంలో ఈ యాసంగి సీజన్ లో 33 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. బావులు, చెరువులు, బోర్లతోపాటు ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడి వరి సాగు చేశారు. ఎస్సారెస్పీ నీరు సక్రమంగా అందకపోవడంతో ఆందోళన చేపట్టారు. వారబందీ విధించడంతో కొన్ని గ్రామాల్లో సాగుచేసిన వరి పొలాలకు నీరందడం లేదని ఆత్మకూరు ఎస్ మండల రైతులు అన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి నీటిని నమ్ముకుని తీవ్రంగా నష్టపోయామని ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా మోతే మండలంలో సుమారు 22 వేల ఎకరాల్లో సాగుచేసిన యాసంగి వరి పంట దెబ్బతినే పరిస్థితి నెలకొంటుంది. బయన్న బాబు నుంచి శ్రీరాంసాగర్ కాలువలకు వెంటనే నీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో శ్రీరాంసాగర్ కాలువలు విస్తరించి ఉన్న మోతే, తిరుమలగిరి, తుంగతుర్తి, ఆత్మకూరు ఎస్, చివ్వెంల, నడిగూడెం, మునగాల మండలాల్లో బోర్లు, బావుల్లో నీటిమట్టం అడుగంటుతుంది. కొన్నిచోట్ల వ్యవసాయ బావుల్లో చుక్కనీరు కూడా లేకుండా ఎండిపోయాయి. నీరు పాతాళానికి చేరుతుండడంతో పరిస్థితి ఏమిటా అని రైతులు అయోమయం చెందుతున్నారు. ఈ సంవత్సరం పెద్దగా ఎస్సారెస్పీ కాలువ నీరు అందలేదని మోతె మండలంలోని పలు గ్రామాల రైతులు అంటున్నారు. ప్రతి సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లలో రైతులు ఏదో ఒక ప్రతిభంధకాన్ని ఎదుర్కొని నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టించినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. పెట్టిన పెట్టుబడి పూడని పరిస్థితి ఏర్పడింది. చివరికి అప్పుల పాలు కావలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కనిపించని కండ్లల్లో వెలుగులు నింపిన మహానుభావుడు.... రాజన్న..

మొదటి పేజీ తరువాయి..

సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోగ్య సేవ కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే... కంటి చూపు సమస్యలతో తమ పనులు తాము కూడా చేసుకోలేని స్థితిలో ఉన్న ఎంతో మందిని గమనించి తన సొంత ఖర్చులతో నియోజకవర్గ వ్యాప్తంగా 13 సార్లు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కనిపించని కండ్లల్లో వెలుగులు నింపిన మహానుభావుడు రాజన్న... ఇప్పటివరకు ఉచిత కంటి వైద్య శిబిరాలలో దాదాపు 10 వేల మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకొని కంటి అద్దాలు వాడుతున్నారు. అలాగే 2 వేల మందికి పైగా కంటి ఆపరేషన్ చేయించుకున్న వాళ్ళు ఉన్నారు. ఇలా వారి కండ్లల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెలుగులు నింపిన ఆనందం నియోజకవర్గం ప్రజలల్లో అంతా ఇంత కాకపాయే... ఇంతే కాకుండా కంటి వైద్య శిబిరానికి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన కొంతమందికి వివిధ వ్యాధుల కారణంగా కంటి ఆపరేషన్లు చేయించుకోలేకపోతు శిబిరాల నుండి వెనుతిరిగిన పరిస్థితులను డాక్టర్ల ద్వారా ఆయన తెలుసుకున్నారు... ఏ ఒక్కరు ఏ చిన్న రుగ్మతతో వెనుదిరిగిపోవద్దని తన ప్రాంత ప్రజల ఆరోగ్యంలో.. మరో ముందడుగు వేసిండు. వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టిండు..ఏ ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న కూడా వాటిని ఈ ఉచిత వైద్య శిబిరాల దగ్గరే పరీక్షించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మొట్టమొదటిగా సాంకేతికత నైపుణ్యం కలిగిన మినీ మొబైల్ హాస్పిటల్ ను వినియోగంలోకి తీసుకువచ్చి ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు ఆవరణంలో ఆయన ప్రారంభించారు.. కంటి పరీక్షలతోపాటు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రిలోనే డాక్టర్లు ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షల రిజల్ట్ వచ్చే విధంగా... సి బి పి, ఈసీజీ, డిజిటల్ ఎక్సరే లాంటి సౌకర్యాలతో మొబైల్ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకువచ్చారు...

**రాజన్న నా పెద్ద కొడుకు : పందుల మల్లమ్మ మునుగోడు గ్రామం, నల్గొండ జిల్లా.**



కడుపున పుట్టిన వాళ్లే పట్టించుకోని ఈ రోజుల్లో ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుల మారి తన సొంత ఖర్చులతో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిం చుండు.. అంతే కాకుండా వచ్చిన ప్రతి ఒక్క పేషెంట్ కి కడుపు నిండా భోజనం తినిపించి మరి ఇంటి వరకు క్షేమంగా దిగబెట్టిండు. ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా జరిపిస్తుండు మా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. ఇంతటి మహానుభావుడికి ఏం ఇచ్చి రుణం తీర్చుకోవాలి.

# సాగర్ హైవే ఘోర రోడ్డు ప్రమాదం

**ముగ్గురు మృతి**

**ఎనిమిది మందికి తీవ్ర గాయాలు**

**ఆటోడ్రైవర్ తో పాటు బీహార్, పల్నాడు వాసులు**




**నల్గొండ (నాంపల్లి) ప్రభాతవార్త మార్చి 15**

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ హైదరాబాద్ హైవే పై దేవత్ పల్లి గేటు సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రేఖ్య తాండ గ్రామపంచాయతీలో లోని వస్త్రంతండా పరిధిలో ఇటుక లోడుతో కొండమల్లేపల్లి నుండి ఏపీ 29యు 7795 నెంబర్ గల లారీ మల్లేపల్లి నుండి హైదరాబాదుకు వెళుతుండగా వస్త్రం తండా సమీపంలో 12 మంది ప్యాసింజర్ తో చింతపల్లికి వెళ్తున్న ఆటో నంబర్ ఏపీ 24టిసి 5299 ను వెనక నుండి వచ్చిన లారీ ఢీ కొట్టింది. చింతపల్లి మండలం కోర్ర మాన్ సింగ్ తండాకు కు చెందిన ఆటో డ్రైవర్ కోర్ర భద్ర(57) , బీహార్ రాష్ట్రానికి చెందిన సంతోష్ ఖలీఫా(40) ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లాకు చెందిన బండారు ఇషాక్ (55) లు స్పాట్లోనే మృతిచెందారు. ఆటోలో ప్రయాణిస్తు తీవ్ర గాయాలైన 8 మందిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంతోష్ ఖలీఫా ఇటుక బట్టీలు కార్మికుడిగా పనిచేస్తుండగా బండారు ఇసాక్ తోటలు కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తున్నాడు. మృతి చెందిన ఆటో డ్రైవర్ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు పర్యవేక్షణలో ఎస్సై లింగారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వలిగొండలో ఘోర రోడ్డు ప్రమాదం

**లారీ-బైక్ ఢీ.. ఇద్దరు యువకులు మృతి**

**వలిగొండ, మార్చి 15 (ప్రభాతవార్త):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. అరూరు గ్రామ శివారు తొర్రూరు రోడ్డుపై లారీ, బైక్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.పోలీసుల సమాచారం ప్రకారం వలిగొండ నుంచి తొర్రూరు వైపు వెళ్తున్న లారీని, తొర్రూరు నుంచి వలిగొండ వైపు వస్తున్న బైక్ ఎదురెదురుగా ఢీకొట్టింది. ఢీకొట్టిన ప్రభావం తీవ్రంగా ఉండడంతో బైక్ పూర్తిగా ధ్వంసమైపోయింది. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్ తన సిబ్బందితో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాల వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా ఒకరిని అనురాగ్ రాయ్ (28)గా గుర్తించారు. అతను వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని బంకుర జిల్లా బంగ్లా హిందూపూర్ ప్రాంతానికి చెందినవాడని ప్రస్తుతం స్వరాజ్ నగర్, బోరబండ, హైదరాబాదులో నివాసముంటున్నట్లు పోలీసులు తెలిపారు. మరో యువకుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.ప్రమాదం కారణంగా కొంతసేపు ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుల సెల్‌ఫోన్లలో ఉన్న సిమ్ కార్డులు , ఇతర ఆధారాల ఆధారంగా వారి కుటుంబ సభ్యులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి అధిక వేగం లేదా నిర్లక్ష్య డ్రైవింగ్ కారణమై ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.స్థానికుల్లో విషాదం:ఈ ప్రమాదం గురించి సమాచారం తెలిసిన వెంటనే అరూరు గ్రామం ,పరిసర ప్రాంతాల ప్రజలు ఘటన స్థలానికి చేరుకుని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒకేసారి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడంతో స్థానికుల్లో విషాద వాతావరణం నెలకొంది.

## తుక్కాపురంలో విషాద ఘటన

**భువనగిరి రూరల్ మార్చి 15 ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపురం గ్రామం లో ఆదివారం తెల్లవారుజామున జరిగిన దారుణ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో కన్న కూతురిని గొంతు కోసి హత్య చేసి, కుమారుడిని కూడా చంపేందుకు ప్రయత్నించగా తప్పించుకొని కేకలు వేస్తూ పారిపోయాడు.అనంతరం తాను ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బెజ్జంగి నరేందర్ రెడ్డికి తుక్కాపురం గ్రామానికి చెందిన రత్నమాల( నీలిమ)తొ సుమారు 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి కీర్తన రెడ్డి (14), అంశాంత్ రెడ్డి (12) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు.కొంతకాలంగా నీలిమ మతిస్థిమితం సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇద్దరు పిల్లలతో కలిసి తుక్కాపురంలో ఉన్న తల్లి గారి ఇంటికి శనివారం వెళ్లినట్లు సమాచారం.ఆదివారం తెల్లవారుజామున ఇద్దరు పిల్లలను చంపి తాను కూడా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కూతురు కీర్తన రెడ్డి (14) గొంతును కత్తితో కోసి దారుణంగా హత్య చేసింది. అనంతరం కుమారుడు అంశాంత్ రెడ్డి (12)ని కూడా అదే విధంగా చంపేందుకు ప్రయత్నించింది.అయితే ప్రమాదాన్ని గమనించిన కుమారుడు త్రుటిలో తప్పించుకుని బయటకు పరుగెత్తి కేకలు వేయడంతో స్థానికులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే నీలిమ ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించింది.స్థానికులు వెంటనే స్పందించి ఆమెను కిందకు దించి భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో తుక్కాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# చిన్నకాపర్తిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

## సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్

**చిట్యాల రూరల్, మార్చి 15, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. అలాగే వారికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం శుభ్రంగా ఉండటంతో పాటు ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నకాపర్తిని ఆదర్శ గ్రామ పంచాయతీగా చిన్నకాపర్తిని తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని, ఇందుకోసం అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇల్లు, ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా గ్రామ ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి



గ్రామస్థుడి బాధ్యత అని పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామాభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు పాకాల నర్సింహా, రుద్రారపు లక్ష్మణ్, ఈరమళ్ళ దయాకర్, రొండి నర్సింహా, పెర్క నాగరాజు, ఏఎన్ఎం సరస్వతి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు నందిపాటి మహేష్, ఆశా వర్కర్లు షేక్ మున్నీసా, ఆవుల సునీత, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకాపర్తిలో పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, సన్మానం

**చిట్యాల రూరల్, మార్చి 15, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.అదేవిధంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం వారికి సబ్బులు, కొబ్బరి నూనె, షాంపూలు వంటి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండటంలో పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమని కొనియాడారు. పెద్దకాపర్తిని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత కేవలం కార్మికుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య, నీలకంఠం విజయ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, మర్రి గోపాల్ రెడ్డి, సాగర్ల నాగరాజు, అనగంటి నరేష్, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లా లో మన అశోక్ యాదవ్ కీ డాక్టరేట్

**డిండి, మార్చి 14, ప్రభాతవార్త,**





ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థి జేఏసీ వ్యవ స్థాపకులు మన అశోక్ యాదవ్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించడం జరిగింది. తెలంగాణ లో భారీ ప్రాజెక్టులకు భూసేకరణ న్యాయ పరమైనటు వంటి సమస్యలు అనే అంశంపై ప్రిన్సిపల్ అండ్ రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.బి. ద్వారకనాథ్ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు తను సమర్పించిన తీసిస్ తో సంతృప్తి చెందిన అనంతరం మార్చి మొదటి వారంలో డాక్టరేట్ ప్రకటించడం జరిగింది. 2008 లో రాష్ట్ర స్థాయి లో 94వ ర్యాంక్ ద్వారా ప్రవేశం పొంది 2013 లో ఎల్.ఎల్.బి.ఐదు సంవత్సరాల కోర్సు ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల లో పూర్తి చేశారు. తదనంతరం 2014 నుంచి 2016 వరకు ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలు అనే అంశంపై తన యొక్క ఎల్ఎల్ఎం.ను పూర్తిచేసి. 2018 నుంచి నేటి వరకు తన యొక్క పిహెచ్డిని పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ ని ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల, డీన్ అండ్ హేడ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, సీనియర్ ప్రొఫెసర్ లాసెట్ కన్వినర్ డాక్టర్ బి విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రాధిక యాదవ్, డాక్టర్ అపర్ణ,డాక్టర్ అనురాధ, సహచర పరిశోధకులు, విద్యార్థి నాయకులు, అభినందనలు తెలియజేశారు. మన అశోక్ యాదవ్ నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలానికి చెందినటువంటి వ్యక్తి తను మన ప్రాంతానికి చెందడం గర్వకారణం ఇతను ప్రస్తుతం తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 15**

నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్ లో 2009-2010 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకుని ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో గడిపిన రోజుల్ని గుర్తు చేసుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలపరుచుకుంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ముద్దం నరసింహ హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. అలాగే ఉపాధ్యాయులు పాశం శ్రీనివాస్ రెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, సుజాత , కళ్యాణి పాల్గొని తమకు శిష్యులైన విద్యార్థులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు రాగిరి శివశంకర్, కోన శివారెడ్డి, సాయి కిరణ్, లింగస్వామి, రాంప్రసాద్, మల్లికార్జున్, రవళి, నిర్మల, సుమలత, శ్రావణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## గీత కార్మికుడు మృతి

**మాడుగుల పల్లి, మార్చి 15 ప్రభాత వార్త**



మండలంలోని చెరువు పల్లి గ్రామానికి చెందిన, కొమ్మగాని సైదులు గౌడ్ (55) వృత్తి రీత్యా గీత కార్మికుడు కావడం తో,రోజు వారి కార్యక్రమం లో భాగంగా ఆదివారం సాయంత్రం అందాజా 4 నుంచి 5 గంటల సమయంలో తాటి చెట్టు పై నుంచి పడి మృతి చెందినట్లు స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి, భార్య,ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు.

# హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**డిండి, మార్చి 15, ప్రభాతవార్త,**



డిండి మండల పరిధిలోని గోనకల్ లో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు గ్రామంలో ఎవరు చనిపోయిన పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం పట్ల గ్రామంలో ఉన్న పేదవారికి ఎంతో మేలు కోరుతుందని గ్రామ ప్రజలు హెల్పింగ్ హాండ్స్ గ్రూపుని అభినందిస్తున్నారు. ఇటీవల మృతి చెందిన గోరేటి ఈశ్వరమ్మ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి వినయ్ కుమార్, సుంకరి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కట్టంగూర్, మార్చి 15, ప్రభాతవార్త,**

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాలకు మండల స్థాయి ఎంపిక పరీక్షను ఈ నెల 16న మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో నిర్వహించ నున్నట్లు మండల విద్యాధికారి అంబటి అంజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఐదు పాసు ఫోటోలు, ఆధార్ జిరాక్స్, స్టడీ సర్టిఫికెట్, 3వ తరగతి పాస్ సర్టిఫికెట్, జనన, కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని పేర్కొన్నారు. అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT MEDCHAL**
**OS NO. 775 OF 2022**

Between.
**K. PUSHPAMMA** ...Plaintiff
AND
**SINGI REDDY YADI REDDY AND OTHERS** ...Defendants

To,
**The Defendants,**
**12) P. LAXIMI W/o Bal Reddy.**
C/o & D/o R. Satyamma, R/O H.No: 2-26. HAJIPUR, Bommala Ramaran Mandal, Yadadri District. T.S. 508 126
**13) BHAGYAMMA** W/o Penta Reddy,
C/o & D/o R. Satyamma, R/O H.No: 2-26. HAJIPUR, Bommala Ramaran Mandal, Yadadri District. T.S. 508 126
**14) KALAMMA** W/o Anji Reddy,
C/o & D/o R. Satyamma, R/O H.No: 2-26. HAJIPUR, Bommala Ramaran Mandal, Yadadri District. T.S. 508 126

To whomsoever it may concern the Petitioner **SMT. K. PUSHPAMMA** W/o K. Sathi Reddy D/o Late Singi Reddy Malla Reddy had filed case in OS No. 775/2022, on the file of HON'BLE II ADDL. DISTRICT & SESSIONS JUDGE at MEDCHAL Malkajgiri District, for PARTITION AND SEPARATE POSSESSION against her brothers, sisters and along with other joint family members, in the said suit comprised following Sy. No's 338, 339, 340, 341, 409, 410, 439, 545, 574, 575, 682, and 1247, altogether to an extent of Ac57-21gts, situated at Shamir-pet revenue Village & Mandal, Medchal Malkajgiri District, Telangana State. The above said suit is posted on **31st March 2026** for enquiry and for calling the objections if any. Above said defendants are having objections with regard to the above said property they may directed to appear before the HON'BLE II ADDL. DISTRICT & SESSIONS JUDGE at MEDCHAL Malkajgiri District on **31.03.2026 at 10.30 AM** in person or through Advocate, otherwise the matter will be decided in favor of the Plaintiff.

(By the Order of the Court)
**Sd/- A. VENKATA RAMANA REDDY**
**ADVOCATE**
Flat No. 504, NMR's GSR Residency,
Friends Colony, Chanda Nagar,
Hyderabad-500 050.
**Cell No. 9440401098.**



**పత్రిక ప్రకటన**

చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన బెజవాడ లక్ష్మీనారాయణకు సంబంధించిన ఏపీ 16 టి ఎఫ్ 955 7 గల గూడ్స్ ట్రాలీ ఆర్ సి పర్మినెంట్ పేపర్లు 25, 2 2026న బేతవోలు నుండి చిలు కూరు వస్తుండగా మార్గమధ్యలో పోయినవి దొరికిన వారు 9640085112 నెంబర్ కు ఫోన్ చేయగలరని మనవి.

# తెగుళ్ళ బారిన వరి పైర్లు పెరిగిన పెట్టుబడి - ఆందోళనలో రైతులు

**నడిగూడెం, మార్చి 15, ప్రభాతవార్త**

:యాసంగి లో సాగు చేసిన వరి పైర్ల కు తెగుళ్ల సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తెగుళ్ళ నివారణకు వివిధ రకాల మందులను వినియోగిస్తుండడంతో పెట్టుబడి పెరుగుతుందని రైతులు అంటున్నారు. పాము పొడ, అగ్గి తెగులు, బూజు తెగులు వరి పైర్లకు సోకాయి. మండలంలోని రామాపురం, సిరిపురం, వల్లపురం, చెన్నకేశవపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, తెల్లబెల్లి, చాకిరాల, నారాయణపురం, రత్నవరం తదితర గ్రామాలలో బావులు, బోర్లు, సాగర్ ఎడమ కాలువ కింద సాగుచేసిన వరి పైర్లు తెగుళ్ల బారిన పడ్డాయి. తెగుళ్ల నివారణకు రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుని మందులను పిచికారి చేస్తున్నప్పటికీ అదుపులోకి రావడం లేదు. దీంతో పెట్టుబడి పెరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించకపోవడంతో రైతులు సొంతంగా పెట్టుబడి పెట్టి వరి సాగు చేశారు. పెట్టుబడి తెగుళ్ల కారణంగా అదనమైందని దీంతో నష్టపోతున్నామని రైతులు అంటున్నారు. వాతావరణంలో మార్పు కారణంగా మండలంలోని వివిధ గ్రామాలలో సాగుచేసిన వరి పైర్లు తెగుళ్ల బారిన పడ్డాయి. పగటి వేళల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటం రాత్రి సమయాల్లో చలి ఉండటం దీనికి తోడు మంచు కురవడము వరి పైర్లకు తెగుళ్ల సోకడం కారణంగా చెప్పవచ్చు. మరో నెల రోజుల్లో వరి పొలాలు కోయనున్నారు. ఈ క్రమంలో తెగుళ్ల సోకడంతో దిగుబడి తగ్గుతుందని రైతులు అంటున్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిభందకంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వరిపైర్లను పరిశీలించి తెగుళ్ల నివారణకు సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# కొండెక్కిన నిమ్మ ధరలు తగ్గిన దిగుబడి

**నడిగూడెం, మార్చి 15, ప్రభాతవార్త**

:దిగుబడి తగ్గడంతో నిమ్మకాయల ధరలు విపరీతంగా పెరిగాయి. నిమ్మ తోటలకు పలు రకాల తెగుళ్ల సోకడంతో దిగుబడి తగ్గింది. నిమ్మకాయల వినియోగం పెరగడంతో దిగుబడి తగ్గిన కారణంగా ధరలు పెరిగాయి. నిమ్మ బస్తా(23 కేజీల టిక్కీ) రూ.2000 నుండి రూ.2,500 కు పెరిగింది. దిగుబడి తగ్గడంతో నిమ్మ తోటల రైతులతోపాటు కౌలుకు తీసుకున్న రైతురు కూడా నష్టపోతున్నారు. ఎంతోమంది రైతులు నిమ్మ తోటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నిమ్మ చెట్ల పైన పూత రాలి పిందే కూడా లేకపోవడంతో దిగుబడి తగ్గింది. ప్రతి సంవత్సరం మార్చి నుంచి మే వరకు మొదటి విడత నిమ్మకాయల సీజన్ కాగా ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు రెండో విడత నిమ్మకాయల సీజన్ ఉంటుంది. గతంలో ఒక్క నిమ్మకాయ చెట్టుకు మూడు నుంచి నాలుగు బస్తాల దిగుబడి రాగా ప్రస్తుతం ఒక్క బస్తాకు మించి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో నిమ్మకాయలకు మంచి రేటు ఉన్నప్పటికీ దిగుబడి తగ్గడంతో ప్రయోజనం లేకుండా పోయింది. వాతావరణం లో మార్పు కారణంగా తెగుళ్లు సోకి నిమ్మకాయల దిగుబడి తగ్గిందని రైతులు అంటున్నారు. తెగుళ్ళ నివారణకు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ పెట్టుబడి పెరిగిందే తప్ప ఫలితం కలగలేదని వాపోతున్నారు. వేసవికాలంలో నిమ్మకాయలను ఎక్కువగా వాడుతారు. ఈ క్రమంలో దిగుబడి తగ్గి ధరలు కొండెక్కడంతో రైతాంగం పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ధరల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వ సహకారం..

**కోదాడ, మార్చి 15, ప్రభాతవార్త :**

ప్రకృతి వ్యవసాయానికి తన సహకారంతో పాటు ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని స్థానిక శాసనసభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం రైస్ మిలర్స్ అసోసియేషన్ భవనం లో సిరి ఫౌండేషన్ ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా హాజరైన ఆమె మాట్లాడారు. రోజు రోజూకు వాతావరణం లో మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా, నేలలకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలన్నారు. ప్రస్తుత రోజులలో రసాయన సాగుతో నేల సారం దెబ్బతింటున్నదన్నారు. భవిష్యత్ తరాల కోసం ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు.




ప్రకృతి వ్యవసాయం కోసం ఒక ప్రత్యేక విధానం తేవడానికి కృషి చెస్తానని హామీనిచ్చారు.కోదాడ పట్టణంలో మిద్దె తోటల సాగు అభివృద్ధికి తనవంతు కృషి చేస్థానన్నారు. నకిరేకల్ ఏ డి ఏ ఎం డి జానిమియా, ఖమ్మం జిల్లా ప్రకృతి రైతు కుడుముల వెంకట రామి రెడ్డి ప్రకృతి వ్యవసాయంలో మెలకువలు, ఖమ్మం కు చెందిన కొణిదెనా శ్రీనివాస్ మిద్దె తోటల సాగులో మెలకువలు వివరించారు. అనంతరం కోదాడ, హుజుర్నగర్ డివిజన్ ల లోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న, మిద్దె తోటలు సాగు చేస్తున్న రైతులకు సేవ చేస్తున్న వారికి ఉగాది పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ 12 వ వార్డు కౌన్సిలర్ గుండపునేని పద్మావతి నాగేశ్వరావు, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య, సమీకృత సాగు రైతు వాసికర్ల శేషు కుమార్, చంద్రా వెంకటేశ్వరరావు, శ్రీనాథ్ రెడ్డి, ఒరుగంటి రోజా, కొండల్ రావు, గుండెపంగు రమేష్, రైతులు, మిద్దె తోటల సాగుదారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**నడిగూడెం, మార్చి 15, ప్రభాతవార్త:**

పేదింటి ఆడపడుచులను ఆదుకోటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ లు అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండలానికి చెందిన కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను 30 మంది లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. ప్రభుత్వము ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, బృందావనపురం,చాకిరాల, వల్లాపురం ఎక్లాస్క ఖాన్ పేట, ఎక్లాస్ ఖాన్ పేట తండా సర్పంచులు కంభంపాటి సరిత, చిర్ర రమ్య నాగేందర్, కేశగాని సరిత లక్ష్మణ్, నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి వెంకటనారాయణ, నాయకులు



పల్లా వెంకటరెడ్డి,పాతకోట్ల నాగేశ్వరరావు,కాసాని శివలింగం,బాణాల నాగరాజు,భారీ వెంకన్న,సైదా నాయక్,వీరబాబు అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల ఎంపికలు

**అనంతగిరి మార్చి 15 ప్రభాత వార్త**

:క్రీడా పాఠశాలల ప్రవేశాల ఎంపికను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ముత్తినేని కోటేశ్వరరావు ఓ ప్రకటన ద్వారా సూచించారు. 2017 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31వ తేదీ మధ్య జన్మించి 202627 విద్యా సంవత్సరానికి 4వ తరగతి చదువబోతున్న విద్యార్థులు ఈ ఎంపికకి అర్హులని తెలిపారు. ఆసక్తి,అర్హులైన విద్యార్థులు [illegible] వెబ్సైట్లో ఎంపిక తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.ఎంపికలు సోమవారం అనగా నేడు మండల పరిధిలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికలు ఉంటాయన్నారు.ఎంపికలకు హాజరయ్యే విధ్యార్థులు ప్రస్తుత పాఠశాల నుంచి స్టడీ సర్టిఫికెట్,పంచాయతీ కార్యాలయం నుంచి పుట్టిన తేదీ ధ్రువపత్రం,3వ తరగతి పురోగతి నివేదిక కాపీ,ఆధార్,కుల ధ్రువపత్రం,ఐదు పాస్పోర్ట్ సైజు ఫొటోలు తీసుకొని వెళ్లాలని సూచించారు.కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నామా నరసిం హారావుల నేతృత్వంలో మండలంలో కబడ్డీ తో పాటు ఇతర క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు సహకారాలు అందిస్తామన్నారు.




## గ్రామ అభివృద్ధి లో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎనలేనిది



**నడిగూడెం, మార్చి 15, ప్రభాతవార్త**

:తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందిని గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజల సంక్షేమానికి పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని వారి సేవలు వెలకట్టలేమని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన వారిలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కే రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఉత్తమ రైతులకు ఉగాది పురస్కారం




**మునగాల ,మార్చి 15, ప్రభాతవార్త**

:మండలంలోని ఉత్తమ రైతులకు సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారం ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి చేతుల మీదుగా లభించినట్లు ఉత్తమ రైతు మూల వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అవలంబిస్తున్న రైతులను గుర్తించి ఈ పురస్కారం అందించడం అభినందనీయం అన్నారు. ఇంటి ఆవరణలో ప్రకృతి సేద్యం చేస్తూ కూరగాయలను పండిస్తున్న రైతులను గుర్తించినట్లు చెప్పారు. మండల రైతులకు తన వంతు ప్రకృతి వ్యవసాయ సలహా సూచనలు అందించడంలో ముందుంటానని అన్నారు. సాగు పద్ధతులను విస్తృతం చేయనున్నట్లు తెలిపారు.

## సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి

**మునగాల, మార్చి 15, ప్రభాతవార్త**

:సైబర్ మోసాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవైసీ అప్డేట్ పేరుతో తప్పుడు లింకులు సోషల్ మీడియాలో పంపుతూ మోసాలు జరుగుతున్నాయన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ల ద్వారా ఓటీపీలు అడిగిన చెప్పవద్దన్నారు. తెలియని లింకులు ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవద్దన్నారు.



మోసాలకు గురైనట్లయితే 1930 నెంబర్ కు సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి గ్యాస్ వినియోగదారులు గుర్తించి మోసాల బారిన పడకుండా ఉండాలని కోరారు. గ్యాస్ కొరత పేరుతో తొందరపడవద్దని తెలిపారు. గ్యాస్ కృత్రిమ కొరత చేసినట్లయితే చర్యలు తప్పవు అన్నారు

## గుర్రంపోడులో ఘనంగా కాన్షీరాం 92వ జయంతి

గుర్రంపోడు,మార్చి 15, ప్రభాతవార్త



గుర్రంపోడు మండల కేంద్రంలో కాన్షీరామ్ 92వ జయంతి ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మ సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జగన్ మహారాజు పాల్గొని బీసీ, ఎస్సీ, ఎస్టీలంతా రాజ్యాధికారం చేపట్టాలంటే ఐక్యంగా బహుజనులత ఏకం కావాలి మన్యవర్ కాన్సిరాం ఈ భారత దేశ రాజకీయాలను తిరగరాసినటువంటి గొప్ప మహనీయులు అలాంటి మహనీయుని స్ఫూర్తితో ధర్మసమాజ్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో బహుజన రాజ్యం సాధ్యమని మేధావులంతా అర్థం చేసుకొని ఐక్య కార్య చరణ కోసం ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్, నాగరాజ్, మండల అధ్యక్షులు బిక్షం మహారాజ్, ప్రధాన కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షుడు ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి,సభ్యులు శివ చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే తగిన గుర్తింపు



మాడుగులపల్లి,మార్చి 15ప్రభాతవార్త

ఇందిరమ్మ రాజ్యం లోనే, గ్రామ పంచాయతీ కార్మికులకు తగిన గుర్తింపు లభిస్తుందని, పారిశుధ్య పనులు మొదలు కొని, గ్రామంలో నీటి సరఫరా, చెత్త సేకరణ, వంటి అనేక పనులను, ప్రజా రోగ్యం, గ్రామ పారి శుద్యం వంటి విషయాలలో అనునిత్యం వారి సేవలు అమోగమని, వారి సేవలకు గుర్తింపు నిస్తూ ప్రజా పాలన,ప్రజా ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక లో,భాగంగా ఆదివారం మండలంలోని కల్వల పాలెం గ్రామ పంచాయతీ సిబ్బంది, చిట్యాల దాసు, చిట్యాల లింగయ్య లకు,సర్పంచ్ చిట్యాల సునీత దానేలు, ఉప సర్పంచ్ కేసాని ప్రభాకర్ రావు సమక్షంలో లో,వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన మందులను అందచేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లోశాలువాలతో సన్మానించారు. కార్యక్రమం లో వార్డు సభ్యులు,గ్రామస్థు లు తదితరులున్నారు.

## ప్రజల రక్షణే ప్రథమ కర్తవ్యం.

ఎస్ ఐ నాగారం మార్చి 15 ప్రభాత వార్త.

ప్రజల రక్షణే ప్రథమ కర్తవ్యం నాగారం ఎస్ ఐ చిరంజీవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి ఈటూరు క్రాస్ రోడ్ వద్ద వాహన దారుల భద్రత కొరకు అవుట్ డోర్ లెడ్ ఫ్లాట్ లైట్లను ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు ప్రయాణ సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామాల్లో యువత చెడు వేసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు ప్రజాప్రతినిధులు సహకరించారు కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ను ఎవరు ప్రోత్సహించ వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈటూరు సర్పంచ్ వంగూరి దామోదర్ ఫణిగిరి సర్పంచ్ సావిత్రి యాదగిరి గంగి అవిలయ్య బాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు



నిడమనూరు ప్రభాతవార్త మార్చి 15:

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని తుమ్మడం గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఆదివారం ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర నాయకులు విక్రం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మడం గ్రామ సర్పంచ్ బుర్రి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పోతుగంటి అప్పయ్య, గంగుల శ్రీనివాస్, కందుకూరి బాబు, సలికంటి వెంకటేశ్వర్లు, కే పాపయ్య, గుంటి నరేందర్, దిండిగళ్ల సైదులు, గ్రామ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాలలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో నాగార్జునసాగర్ గ్రేడ్ 2 గ్రంథాలయం



నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 15

విజ్ఞానాన్ని పంచే ఆలయంగా, "విజ్ఞాన దర్శని"గా పేరుగాంచిన నాగార్జునసాగర్‌లోని గ్రేడ్–2 గ్రంథాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. దాదాపు ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ గ్రంథాలయం గత 50 సంవత్సరాలుగా విద్యార్థులు, ఉద్యోగార్థులు, పుస్తకాభిమానులకు జ్ఞానదీపికగా నిలుస్తూ వచ్చింది. అయితే ప్రస్తుతం ఈ గ్రంథాలయ భవనం తీవ్ర నిరక్ష్యాన్లికి గురై ప్రమాదకర స్థితిలో ఉండటం ఆందోళన కలిగిస్తోంది.గ్రంథాలయం పైకప్పుకు అమర్చిన మట్టి పెంకులు, రాళ్లు ఊడిపడే పరిస్థితి నెలకొనడంతో పాఠకుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. పాఠకులు చదువుతున్న సమయంలోనే పైకప్పు నుంచి మట్టి పెంకులు, రాళ్లు కింద పడే ప్రమాదం ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.ఇక గ్రంథాలయం భవనం పైకప్పులలో కొన్ని చోట్ల పెద్ద పెద్ద బొక్కలు పడిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. దీంతో వర్షాకాలంలో వర్షపు నీరు లోపలికి చొరబడి పలికి కురిసే పరిస్థితి ఏర్పడుతుందని పాఠకులు చెబుతున్నారు. వర్షం పడినప్పుడు గ్రంథాలయంలో ఉన్న విలువైన పుస్తకాలు తడిచిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని మెయిన్ బజార్ మసీదులో 36వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాట్లాడారు. రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అడావతు అశోక్ నాయక్, నాయకులు మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, కోడి రెక్క ఇంద్ర కుమార్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ యోగా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి

పెద్దవూర మార్చి 15 ప్రభాతవార్త



జాతీయ స్థాయిలో ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్లో భాగంగా 20252026 సంవత్సరానికి గాను యోగా కేటగిరిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు తూడి వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ నెల 17 నుండి 21వ తేదీ వరకు చండీఘర్ లో ఈ యోగా పోటీలను నిర్వహిస్తారు. ప్రస్తుతం ఇతను పెద్దవూర మండలం ఏనెమీదిగూడెం ప్రభుత్వ పాఠశాల నందు పనిచేయుచున్నాడు. కేవలం ఉపాధ్యాయునిగా కాకుండా గణిత శిక్షకునిగా, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా,మోటివేటర్ గా,లైఫ్ స్కిల్ కోచ్ గా చాలాకాలంగా తన సేవలు అందిస్తూ విద్యార్థులకు యోగా,దేశభక్తి, రక్తదానం, హరితహారం, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనం పై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు .ఇప్పటికే ఇతను జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అవార్డులను పొందడం గమన్నార్హ జాతీయస్థాయిలో ఇతను ఎంపిక కావడం పట్ల పెద్దవూర మండల విద్యాధికారి తరి రాము తో పాటు ఇతర మండల విద్యాధికారులు, టీచర్ల సంఘాలు, ఉపాధ్యాయులు తమ హర్షం వ్యక్తం చేశారు.

## 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్దవూర మార్చి 15 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా పెద్దవూర లోని సిద్ధార్థ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 25 ఏళ్ల కిందట పదవ తరగతి చదివిన 2000 2001 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు వివిధ హోదాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు చాలా ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. చిన్ననాటి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని తమ అనుభూతులను పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి కరస్పాండెంట్ వడ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి విద్యార్థులు వివిధ హోదాలలో ఉన్న వారిని అభినందించారు. ఉపాధ్యాయులు కాశీనాథ్, కూన్ రెడ్డి రాంరెడ్డి, నాగేశ్వరరావు, నడ్డి ఆంజనేయులు, టి వెంకటయ్య, బి వెంకటయ్య, జానయ్య, పూర్వ విద్యార్థులు దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి, పోశిరెడ్డి కృష్ణారెడ్డి, సైదిరెడ్డి గుంటక కృష్ణారెడ్డి, కొప్పెర సత్యనారాయణ, గిరి, సీతారాం, మల్లిక,రాధిక,మాధురి తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్వోత్తమ్ రెడ్డి

జాజిరెడ్డిగూడెం మార్చి 15 (ప్రభాత వార్త):

వేల్పుచర్ల స్టేజి వద్ద ఉన్న వి.కె ఫంక్షన్ హాల్‌లో వేల్పుచర్ల గ్రామానికి చెందిన గైగుళ్ల సైదులు కుమారుని వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్ కే. దిలీప్ రెడ్డి, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ రావు, ఉపసర్పంచ్ మామిడి శ్రీను ముదిరాజ్, సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు...

**చింతపల్లి, మార్చి15, ప్రభాతవార్త:**





దేవరకొండ నియోజకవర్గంలో అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన గోవిందు జ్ఞానేష్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకంద్వారా అనేక కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతుందని తెలిపారు. కొత్త ఇంటిలో లబ్ధిదారులు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. అనంతరం కేఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో జంగిటి లక్ష్మి దేవి కృష్ణయ్యయాదవ్ కుమార్తె చైత్రిక మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, చిన్నారిని శీర్వదించారు. మదనాపురం గేట్ సిద్దల దశరథ గార్డెన్లో కొమ్మగోని పద్మ శ్రీనుగౌడ్ కుమారుడి వివాహావేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నాగభూషణం, మాజీ ఎంపీపీ కొండూరు భవానిపవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ హరి నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల గిరి, మల్లారెడ్డి, నరేందర్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, సర్పంచ్ కాసారపుశ్వేతా శ్రీనివాస్, గ్రామశాఖ గోవిందు రవి, కార్యదర్శి కొండల్ యాదవ్, యువ నాయకులు రాజు యాదవ్, ఉప సర్పంచ్ అదిరాల కృష్ణయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యూత్

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూ జ

**ఆలేరు, మార్చి 15, ప్రభాతవార్త :**



మంతపురి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం ఆదివారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను గ్రామ ప్రజలకు చేరవేయాలని, సామాజిక సమానత్వం, విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామ అభివృద్ధితో పాటు అంబేద్కర్ స్ఫూర్తిని తరతరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో విగ్రహ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కందుల నర్సింగ్ రావు, బిక్షపతి, కుమార్, పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్ రిపేర్

**రాజాపేట, మార్చి 15 ప్రభాతవార్త**

రాజపేట మండలంలోని పి హెచ్ సి ని ఇటీవల జిల్లా కలెక్టర్ సందర్శించి ఆర్వో ప్లాంట్ మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాల్సిందిగా తహశీల్దార్ ని ఆదేశించగా తహసిల్దార్ వల్లపు ప్రదీప్ అట్టి ఆర్వో ప్లాంట్ కి మరమ్మత్తులు పూర్తి చేయించారు.

## ఎంపీ చామలను కలిసిన పద్మశాలి నాయకులు.

**. రాజాపేట, మార్చి 15 ప్రభాతవా**



రఘునాథపురం గ్రామానికి చెందిన పద్మశాలి నాయకులు ఆదివారం పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి చేనేత పవర్లూమ్స్ కార్మికుల సమస్యల గురించి యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ,పవర్ లూమ్స్ త్రిప్ట పథకం సమస్య గురించి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల రుణమాఫీ ఉచిత కరెంటు గురించి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. త్రిప్ట పథకం మే 2025 ముగిసి 10 నెలలు కావస్తున్నా ఇంకా ప్రారంభం కాలేదని త్రిఫ్ట్ పథకం ప్రారంభం చేసే విధంగా చేనేత జౌళిశాఖ మంత్రి తో మాట్లాడి ే తిరిగి ప్రారంభించాలని చేనేత కార్మికులకు 8 డిపాజిట్ చేస్తే ఖాతాకు ప్రభుత్వం16 జమ చేస్తున్నదని ( 1200 జమ చేస్తే 2400 ఇస్తుంది) అదే మాదిరిగా పవర్లూమ్ వారికి జమ చేయాలని కోరారు , అదేవిధంగా ఏపీ లో మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఈ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయించిందన్నారు , హ్యాండ్లూమ్స్ ( మగ్గం)కు 200 యూనిట్లు మర మగ్గాలకు 500 యూనిట్ల ఫ్రీ కరెంటు ఇవ్వనుందని, తమిళనాడులో మర మగ్గాలకు750 యూనిట్లు ఫ్రీ గా ఇస్తున్నారని అదేవిధంగా తెలంగాణలో కూడా ప్రభుత్వం అమలు చేయాలని చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి పై సమస్యలు చేనేత మంత్రి తో కమిషనర్ తో చర్చించి అతి త్వరగా అమలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు ఈ సందర్భంగా ఎంపీ చామలను చేనేత శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమం లో గాడి పెల్లి శ్రవణ్ కుమార్ నేత, బింగి రమేష్ నేత, సామల భాస్క ర్ నేత, కటకం పాండు నేత, ఆడపు భాస్కర్ నేత, కటకం హరినాథ్ నేత, భోగ పాండు నేత, భోగ సిద్ధులు నేత, బల్ల హరీష్ నేత లు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట లో అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట మార్చి 14 ప్రభాతవా**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఆది వారం



సెలవు దినం కావడంతో అనూహ్యం గా భక్తుల రద్ది పెరిగింది. దీంతో ఆలయ పరిసరాలు క్యూలైన్లు గర్భాలయం శీఘ్రదర్శనం విష్ణు పుష్కరణ తదితర ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిట లాడాయి. విష్ణు పుష్కరణలో భక్తులు స్నానమా చరించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి అమ్మ వార్లకు భక్తులు తలనీలాలు సమర్పించు కున్నారు . ఉదయం నుండే భక్తులు స్వామి అమ్మ వార్ల దర్శనానికి క్యూలైన్లలో నిలుచు న్నారు. ఆదివారం అందునా ఏకాదశి పర్వదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్ల ను దర్శించుకు న్నారు. స్వామి అమ్మవార దర్శనానికి 5 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఈరోజు స్వామి వారిని దాదాపు 35 వేల మంది భక్తులు దర్శించు కున్నట్టు దేవస్థా నం అధికారు లు తెలిపారు. దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారి లడ్డు పులిహోర ప్రసాదాలను విక్రయించారు. స్థానికంగా ఉన్న మరికొంతమంది భక్తులు ఏకాదశి పర్వదినం కావడంతో గిరిప్రదక్షిణ సైతం కొనసాగించారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**తుర్కపల్లి, మార్చి 15 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గంధ మల్ల, కొండాపురం, వాసాలమర్రి, పల్లెపహాడ్, రుస్తాపూర్, మంచి రోనిమామిళ్ల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను, యాట పొట్టేలను అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ఆలేరు నియోజకవర్గంలో మొదటి విడత 3500 ఇండ్లను మంజూరు చేసినట్లు 90 పూర్తయినయని తెలిపారు. అందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఉండకూడదని ప్రత్యేక దృష్టితో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు బొత్త రాములు, శివరాత్రి లావణ్య జహంగీర్, దొమ్మాట అనురాధ బాబు, పాంగల పవనీత బాలకృష్ణ ,భూక్య రాజారాం నాయక్, నాయకులు ఎలగల రాజయ్య, ధనావత్ భాస్కర్ నాయక్, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, జింకల ఎల్లేష్ యాదవ్ , శ్రీరామ్ మూర్తి,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## పలు శుభకార్యాలలో పాల్గొన్న కంకణాల



**చింతపల్లి, మార్చి15, ప్రభాతవార్త:**

చింతపల్లి మండలకేంద్రంలోని కే.యస్.వి గార్డెన్ లో నసర్లపల్లి గ్రామానికి చెందిన జంగిటి లక్ష్మి కృష్ణ యాదవ్ పుత్రిక చైత్రిక పుట్టిన రోజు వేడుకలో ఆదివారం చింతపల్లి మాజీ జడ్పీటీసీ, జిల్లా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి పాల్గొని చిరంజీవిని ఆశీర్వాదించారు. అనంతరం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మెండె మల్లేష్ పుత్రికల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో, అదేవిదంగా పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన ఈరటి జంగమ్మ యాదయ్య కుమారుడు ఈరటి బిక్షంయాదవ్ సునిత వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకిటి శ్రీశైలం జ్యోతిల కుమార్తెలు గీత, అక్షి తల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నసర్లపల్లి గ్రామ సర్పంచ్ పంబాల మాలతి వెంకటయ్య, ఉప్పరిపల్లి గ్రామ సర్పంచ్ మెండె వెంకటయ్య, ఉప్పరిపల్లి మాజీ సర్పంచ్ ఉజ్జయిని లక్ష్మణ్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కదారి మల్లయ్య, మేకల వెంకటయ్య, సిమర్ల శ్రీనుయాదవ్, మల్లోజు గోపి, జిట్ట జగదీష్, చాట మల్లేష్, గడ్డం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల నాట్య ప్రదర్శ న

**యాదగిరిగుట్ట మార్చ్ 15 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో ఆదివారం ఏకాదశి సందర్భం గా ఏర్పాటు చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలు భాగంగా నృత్య వాని డ్యాన్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే ప్రదర్శిం చ బడిన



కూచిపూడి నాట్యం భక్తులను ఎంతోఆకట్టుకుంది.. చిన్నారులు చేసే



భావభావా లు ప్రదర్శకులను రంజింప చేశాయి. ఈ నాట్యంలో చాలా మంది 12 సంవత్సరాలలోపు చిన్నారులు ఉండడంతో పలువురి మన్ననలను పొందారు. ఈ నాట్య ప్రదర్శన సుమారు గంట పాటు జరిగిన ఈ ప్రదర్శన భక్తులను ఎంతో ఆకట్టుకొని ప్రశంసలు పొందారు.

## పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య శిబిరం

**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 15**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా నార్కెట్‌పల్లి మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల కోసం ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నార్కెట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. పని సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధుల నివారణ వంటి అంశాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. అలాగే అవసరమైన మందులు అందజేసి తగిన వైద్య సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. విజయ్ కుమార్



పాల్గొని పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. వారు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాలలో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొని కార్మికులకు ఆరోగ్య సేవలు అందించారు. అలాగే పారిశుధ్య కార్మికులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ద్వారా పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అధికారులు తెలిపారు.




## మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్

**చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త**



ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కార్మికులకు సఫాయి మిత్ర హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, కమిషనర్ దండు శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మికి సైదులు యాదవ్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## పోలీస్ స్టేషన్లలో గ్రంథాలయాల ఏర్పాటు హర్షణీయం

### నకిరేకల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరిబాబు

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 15** నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని 20 పోలీస్ స్టేషన్ లలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం హర్షణీయం అని హరిబాబు అన్నారు. నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, ఫిర్యాదారులకు పఠన అలవాటు పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు. విద్య ద్వారానే మనిషిలో నిజమైన పరివర్తన వస్తుందని, పోలీస్ స్టేషన్లలో గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా సిబ్బందితో పాటు ఫిర్యాదారులకు, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను సామాజిక బాధ్యతతో విపంచి ఫౌండేషన్ సేవలు హర్షణీయమని కొనియాడారు. విపంచి



ఫౌండేషన్ వినూత్న కార్యక్రమానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, గద్దం సత్య నారాయణ, మండలోజు శ్రీనివాస చారి, శ్రీరాములు, గద్దం వెంకటరమణ, కోనేటి వెంకన్న, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

**చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త**



మున్సిపాలిటీలోని పదో వాడికి చెందిన దాసరి పద్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత రమేష్ ఆదివారం పద్మ మృతదేహంపై పూలమాలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కౌన్సిలర్లు బొబ్బిలి సందీప్ రామ్ రెడ్డి, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, దాసరి నరసింహ తదితరులు ఉన్నారు

## ప్రజా పోరాటాల యోధుడు శ్రీరాములుకు ఘన నివాళి..

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 15**



ఆదివారం నల్లగొండ జిల్లా నకిరేకల్ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు, ప్రజా పక్షపాతి చెరుకు శ్రీరాములు ప్రథమ వర్ధంతి కార్యక్రమం భావోద్వేగాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షురాలు విమలక్క పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అనంతరం ఆమె మాట్లాడుతూ..** అణగారిన వర్గాల గొంతుకగా, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనశక్తి నాయకులు పల్స యాదగిరి, జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు చెరుకు సతీష్, కుటుంబ సభ్యులు మరియు పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. విప్లవ గీతాల మధ్య సాగిన ఈ కార్యక్రమంలో శ్రీరాములు చేసిన సామాజిక సేవలను వక్తలు స్మరించుకున్నారు..

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎరసానిగూడెం సర్పంచ్ ఆకిటి శంకర్

**కట్టంగూర్, మార్చి 15, ప్రభాతవార్త,** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్విని చేసుకోవాలని మండలంలోని ఎరసానిగూడెం సర్పంచ్ ఆకిటి శంకర్ కోరారు. ఆదివారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని చిన్మయి హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ చెవి, ముక్కు, గొంతు వైద్యులు డాక్టర్ చెవుల శ్వేత ఆధ్వర్యంలో ఉచిత చెవి, ముక్కు, గొంతు వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఆకిటి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకిటి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం చాలా అవసరమని తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని



ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్మయి హాస్పిటల్ వైద్య బృందానికి, డాక్టర్ శ్వేతకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు, గ్రామపంచాయితీ సిబ్బందికి, విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. అలాగే చెవి, ముక్కు, గొంతు ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత యాదగిరి, ఉపాధ్యాయులు గాలి సంధ్యారాణి, తరాల పరమేష్ యాదవ్, వార్డు సభ్యులు నామా సైదులు, గ్రామ పెద్దలు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, సుధాకర్, నాగార్జున, ఆశా వర్కర్ ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం పెళ్లి కానుక అందజేసిన కౌన్సిలర్

**చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త**



మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 5వ వార్డు కౌన్సిలర్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు వార్డు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఆ హామీ మేరకు సంతోష్ నగర్ కు చెందిన బద్దుల భాగ్యమ్మ శ్రీనివాస్ యాదవ్ ల ద్వితీయ కుమార్తె స్వాతి వివాహం సందర్భంగా, చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి రూ.15,116/ లను వివాహ కానుకగా అందజేశారు.

## ఓడినా ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న శ్రీకాంత్

**చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఐదో వార్డుకు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన దయ్యాల సమతా శ్రీకాంత్ లు వార్డులో జరగనున్న ప్రతి ఆడబిడ్డ వివాహానికి 10116 లు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలలో ఓడినా సరే హామీని నిలబెట్టుకుంటూ ఆదివారం వార్డుకు సంబంధించిన బత్తుల భాగ్య శ్రీనివాసుల కూతురు వివాహానికి హాజరై 10116 రూపాయలను కానుక అందజేశారు. మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, ఆగు అశోక్ తదితరులున్నారు.



# వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

క్యాట్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలె. వెంకటేశ్వర్లు



**కనగల్ ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** విద్యార్థి స్థాయి నుంచే వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని క్యాట్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలె. వెంకటేశ్వర్లు కోరారు. మార్చి 15న ప్రపంచ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా క్యాట్కో నల్లగొండ జిల్లా వినియోగ దారుల సంఘాల సమన్వయ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల కనగల్ (బాలురు) నల్లగొండలో వినియోగదారుల అవగాహన చైతన్య సదస్సు ఆదివారం జరిగింది. ఈ సదస్సుకు ఎన్డీసీసీసి జిల్లా అధ్యక్షులు అన్నెబోయిన మట్టయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తలుగా క్యాట్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలె. వెంకటేశ్వర్లు, ఎం జి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్. మధు లు హాజరై మాట్లాడుతూ.. "అమెరికాకు చెందిన రాల్ఫ్ నాడార్ వినియోగదారుల ఉద్యమ పితామహుడు. ఆయన చేపట్టిన ఉద్యమ ఫలితంగా 1962 మార్చి 15న అప్పటి అమెరికా ప్రభుత్వం జాన్ ఎఫ్ కెన్నెడీ అధ్యక్షతన చట్టం తయారుచేసి వినియోగదారులకు హక్కులు కల్పించింది. 1973 నుంచి ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం మార్చి 15న ప్రపంచ వినియోగ దారుల దినోత్సవం జరుపుకుంటున్నామని, ఆవిధంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది మార్చి 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల రక్షణ దినోత్సవ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, అందులో భాగంగానే ఈ ఏడాది "సురక్షితమైన ఉత్పత్తులు నమ్మకమైన వినియోగ దారులు అనే అంశంపై వినియోగ దారుల్లో చైతన్యం తీసుకురావడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు వినియోగదారుల సంక్షేమ సంఘాలు స్వచ్ఛందంగా కృషి చేస్తున్నాయని వివరించారు. ఈరోజుల్లో మార్కెట్లో అనేక రకాల వస్తువులు అందుబాటులోకి వచ్చాయి. కానీ, ప్రతి ఉత్పత్తి సురక్షితంగా ఉండాల్సిన అవసరం లేదు కదా..! అందువల్ల వినియోగదారులే జాగ్రత్తగా ఉండి, నాణ్యమైన మరియు సురక్షితమైన ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలి. తద్వారా వినియోగదారుల ఆరోగ్యాన్ని, ఆస్తిని కాపాడడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వినియోగదారులు ఒక వస్తువు కొనుగోలు చేసే ముందు దాని నాణ్యత, తయారి తేదీ, గడువు తేదీ మరియు ధర వంటి వివరాలను పరిశీలించాలి. అలాగే రసీదు తప్పకుండా తీసుకోవాలి. నకిలీ లేదా నాణ్యతలేని వస్తువులు కొనుగోలు చేస్తే ఆరోగ్యానికి హాని కలగడంతో పాటు ఆర్థికంగా నష్టం కూడా కలుగుతుందని వివరించడం జరిగింది. వినియోగదారుల హక్కులను కాపాడడానికి ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తోందని, వినియోగదారుల హక్కులలో ముఖ్యంగా భద్రతా హక్కు, సమాచారం తెలుసుకునే హక్కు, ఎంపిక హక్కు మరియు ఫిర్యాదు చేసే హక్కు ఉన్నాయి. వినియోగ దారులు తమ హక్కులను తెలుసుకొని అవసరమై నప్పుడు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ లో ఫిర్యాదు చేయవచ్చని తెలియజేసారు. "ప్రతి వినియోగదారుడు జాగ్రత్తగా ఉండి సురక్షితమైన మరియు నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించాలి. మార్కెట్లో కొనుగోలు చేయడానికి సురక్షితమైన ఉత్పత్తులు ఉంటేనే నమ్మకమైన వినియోగదారులు ఏర్పడతారు. సురక్షితమైన ఉత్పత్తులు సమాజానికి మేలు చేస్తాయి. వినియోగదారులు తమ హక్కులను కాపాడుకుంటేనే ఆరోగ్యకరమైన మరియు న్యాయమైన మార్కెట్ వ్యవస్థ ఏర్పడుతుంది" అని వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థుల కోసం కన్స్యూమర్ రక్షణ చట్టాలకు సంబంధించిన రెండు పుస్తకాలను పాఠశాల లైబ్రేరియన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డి సిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా మనోహర్, ఎన్డీ సిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. ముస్తఫా, స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసరావు, కన్స్యూమర్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ భావనా ఋషి గంజి, వార్డెన్ డి. లక్కి స్టాలిన్, విద్యార్థుల క్లబ్ మెంబర్స్ ఎం. జస్వంత్, ఎం. గణేష్, పి. చరణ్ తేజ, జె. సాయి తేజ, రోహిత్, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందికి ఘన సన్మానం

గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం





**చిట్యాల రూరల్, మార్చి 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా చిట్యాల మండలం గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, ఏపూర్, ఆరెగూడెం గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గుండ్రాంపల్లిలో సర్పంచ్ బత్తుల లక్ష్మీ ప్రసన్న, సుంకెనపల్లిలో సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య, ఏపూర్ సర్పంచ్ పాలెం మహేష్, ఆరెగూడెంలో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది సేవలకు గుర్తింపుగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం వారికి వైద్య ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పరిశుభ్రత కోసం గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆరెగూడెం గ్రామ నాలుగో వార్డు సభ్యురాలు



పంచాయతీ కార్యాలయానికి గడియారాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకెనపల్లి ఉపసర్పంచ్ కొసనం శేఖర్ రెడ్డి, ఆరెగూడెం వార్డు సభ్యులు సాపిడి అనితఅశోక్, లడే అనిత శ్రీనివాస్, నందిపాటి శ్రీనివాస్ లతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ఆశాకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ వాలీబాల్ పోటీలకు ఎంపిక.

మఠంపల్లి. మార్చి 15 ప్రభాతవార్త.



మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు సీతారాంరెడ్డి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేస్తున్నారు ఇటీవల హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం నుండి ఎంపికైన 12 మంది టీం సభ్యుల్లో సీతారాంరెడ్డి ఎంపికయ్యారు. వీరు తెలంగాణ రాష్ట్రం తరఫున ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రం తరఫున ఆడనున్నారు. సీతారాం రెడ్డి ప్రస్తుతం చిలుకూరు మండలం నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



**మఠంపల్లి. మార్చి 15 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# ఉమ్మడి నల్గొండ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎమ్మెల్యే వేముల వీరేశం



**నల్లగొండ ప్రభాతవార్త మార్చి 15** ఉమ్మడి నల్గొండ జిల్లా ఓలాంపిక్ అసోషియేషన్ అధ్యక్షులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా క్రీడా వర్గాలు, ప్రజా ప్రతినిధులు మరియు అసోషియేషన్ సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.. అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం మరియు సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపడతా . క్రీడలు యువత శారీరకమానసిక దృఢత్వానికి దోహదపడటంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలను కల్పిస్తాయని పేర్కొంటూ, అసోషియేషన్ సభ్యులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసోషియేషన్ సభ్యులు, క్రీడా ప్రతినిధులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సేవలు అభినందనీయం

ఈదులూరు సర్పంచి ఇప్పలపల్లి అనితా శ్రీనివాస్

**కట్టంగూర్, మార్చి 15, ప్రభాతవార్త,** గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతున్న పంచాయతీ కార్మికుల సేవలు ఎంతో అమూల్యమైనవని మండలం లోని ఈదులూరు సర్పంచ్ ఇప్పలపల్లి అనితా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని ఈదులూరు లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కారోబార్, ట్రాక్టర్ డ్రైవర్, సఫాయి వంటి పంచాయతీ సిబ్బందిని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనితా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈదులూరు గ్రామాభివృద్ధి, పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతున్న కార్మికుల సేవలు అమూల్యమైనవన్నారు. వారి కృషిని గుర్తించి సన్మానించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ఉప సర్పంచ్ చింత నాగార్జున మాట్లాడు తూ గ్రామం అభివృద్ధి చెందాలంటే పంచాయతీ సిబ్బంది కృషి ఎంతో అవసరమని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తించి ఈ విధంగా సంబంధించిన అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకన్న, పంచాయతీ వార్డు సభ్యులు పొన్న రమేష్, శ్యామల తుకారం, బీసం మహేష్, మురారి సైదమ్మ, దేవి రెడ్డి పద్మ, తూర్పాటి లక్ష్మి, సూరారపు అనిత, మాజీ ఎంపీటీసీ తవిడబోయిన భవాని, ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# కాన్సీరామ్ స్ఫూర్తితో బహుజనులందరూ ఎదగాలి

**మిర్యాలగూడ, మార్చి 15. ప్రభాతవార్త :.**

బహుజన సమాజ్ పార్టీ ( బీఎస్పీ ) వ్యవస్థాపక అధ్యక్షుడు, దళిత, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అ విశ్రాంతంగా పోరాడిన మహానేత మాన్యశ్రీ కాన్సి రామ్ స్ఫూర్తితో బహుజనులందరూ ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం కాన్సి రాం 92వ జయంతి సందర్భంగా పట్టణంలోని వై జంక్షన్ నందు మున్సి పల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, పలు సంఘాల నాయకులతో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల నుండి స్ఫూర్తి పొంది న కాన్సీ రామ్ సమాజంలో మార్పు కోసం ఉద్యమించారని, ఓటు మనది సీటు మీది అనే నినాదంతో 1984లో బిఎస్పీ ని స్థాపించి రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. సామాజిక న్యాయం కాకూడదు... సామాజిక పరివర్తన కావాలి అనే నినాదంతో పాలకు లను మార్చడం ద్వారానే సమాజం మారుతుందని బోధించిన మహనీయుడన్నారు. మన ఓటు వేయడమే కాదు ఓట్లు వేయించుకునే స్థాయికి ఎదగాలని ఉత్తరప్రదేశ్ లో అణగారిన వర్గాలను ఏకం చేసి బహుజన ప్రభుత్వాన్ని తీసుకురావడంలో ఆయన పాత్ర అద్వితీయమన్నారు. బహుజనుల ఆత్మగౌరవం కోసం నిస్వార్థంగా సేవ చేయాలనే సంకల్పంతో జీవితాంతం వివాహం చేసుకోకుండా వారి హక్కులు,



సమానత్వం, గౌరవం ఆశయ సాధన, కొరకు పోరాడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రాజు, తాళ్లపల్లి రవి, ముక్కగిరి కాంతయ్య, అంజయ్య, బొప్పన నగేష్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదుగుల శ్రీనివాస్, దిలావర్పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, కిరణ్, మొండికత్తి లింగన్న, మచ్చ ఏడుకొండలు, మారం శ్రీనివాస్, బహుజన సంఘాల నాయకులు, కుల, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గ్రామస్థులు

**మాడుగులపల్లి, మార్చి 15ప్రభాత వార్త**

మండలంలోని కల్వల పాలెం గ్రామానికి చెందిన అనంత లక్ష్మి ్మ అనారోగ్యం తో మృతి చెందగా, గ్రామ ప్రజలు కుల, మతాలకు అతీతంగా, గ్రామ సర్పంచ్ చిట్యాల సునీత దానెలు, ఉప సర్పంచ్ కేసాని ప్రభాకర్ రావు ల ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులకు దాదాపు 37000 రూపాయలను, సర్పంచ్ 5000రూపాయలను, గుంజ సంపత్ రావు, కొమ్ము బిక్షము లు, రైస్ బ్యాగ్ లను, మొత్తంగా 41000 రూపాయలను, మృతురాలి కుటుంబసభ్యులకు అందచేసినట్లు తెలిపారు. వారి వెంట, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల యల్లయ్య, తిరుగుడు సోమయ్య,



నాంపల్లి సైదులు, రామగిరి లింగా రావు, గుంజ సంపత్ రావు, కేసాని రంగా రావు, చిట్యాల సుమంత్, చిట్యాల ప్రవీణ్ తదితరులున్నారు.

## కృష్ణదేవరాయల కాలంలో కవులకు కళాకారులకు ప్రత్యేక గుర్తింపు

**ప్రోత్సాహక బహుమతులు అందజేసిన భాస్కరరావు**

**మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త**

కవులు కళాకారులకు గౌరవం లభించిన చోటే అక్కడ సమాజం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందనిత్యాగరాయ జిల్లా పరిషత్ గౌరవఅధ్యక్షులు, రిటైర్డ్ఉపాధ్యాయులు పుల్లాభట్ల వెంకటరామశర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు ఆదివారం (ఏడవ రోజు) సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పందిరి రవీందర్ తో కలిసి జ్యోతి వెలిగించి నాటక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలంలో కవులకు కళాకారులకు పెద్దపీట వేశారు. కాబట్టే ఆనాటి కాలము సస్యశ్యామలంగా కొనసాగిందన్నారు. యువతలోపేరుకుపోయిన అవినీతి ఏరులై మారుతుందని, వాటిని నివారించ గల శక్తి ఒక్క నాటికల ద్వారానే తప్ప మరో మార్గం లేదన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకులోనై వారం రోజులుగా జాతీయస్థాయి పద్య, సాంఘిక నాటిక పోటీలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు



తెలియజేశారు. టీజీవి కళాక్షేత్రం కర్నూలు వారిచే సై సై సైరా నరసింహారెడ్డి పద్య నాటకం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం రౌతు అప్పలనాయుడు కల్చరల్ ట్రస్ట్ గ్రామం పెద్దమేరంగి పార్వతీపురం మన్యం జిల్లా వారు నటించిన యమతీర్పు సాంఘిక నాటికను ప్రదర్శించారు. నటీనటులకు సాంకేతిక నిపుణులకు అతిథులచే శాలువాలతో సన్మానించారు. అనంతరం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ప్రోత్సాహక బహుమతులతో పాటు షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీ నారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## ఐ డ్రాప్స్ వేస్తే చిన్నారి కంటినుంచి రక్తస్రావం

**.. .. ఆందోళన చేసిన కుటుంబసభ్యులు**

**మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త**

ఐ డ్రాప్స్ వేస్తే చిన్నారి కంటినుంచి రక్తస్రావం జరగ్గా కుటుంబ సభ్యులు ఆందోళన చేసిన ఘటన ఆదివారం మిర్యాలగూడలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...తిరుమలగిరి సాగర్ మండలం చెంచువానితండాకు చెందిన మోక్షి త (6) కంటి ఇన్ఫెక్షన్ రాగా పట్టణంలోని ఆర్వీ కంటి వైద్యశాలకు తీసుకువచ్చారు. చిన్నారిని పరీక్షి ంచిన డాక్టర్ కిరణ్ కంటిలో ఇన్ఫెక్షన్ ఉందని ఐ డ్రాప్స్ ఇచ్చారు. ఐ డ్రాప్స్ వేసిన కొద్దిసేపటికే చిన్నారి కంటి నుంచి రక్తస్రావం జరిగింది. ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు తిరిగి అదే ఆసుపత్రికి తీసుకురాగా డాక్టర్ అందుబాటులో లేకపోగా సిబ్బంది



దురుసుగా ప్రవర్తించారన్నారు. ఘటన పై డాక్టర్ కిరణ్ ని వివరణ కోరగా వందలో ఒక్కరికి ఇలా జరుగుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆందోళన విషయం తెలిసిన పోలీసులు సమస్య పరిష్కారం

## హిందు ధర్మాన్ని అవమానించడం ఎమ్మెల్యే మందుల సామేల్ కు తగదు

**తుంగతుర్తి. మార్చి 15. పభాతవార్త:**

హైదరాబాదులోని గాంధీ భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామేల్ హిందూ ధర్మానికి అవమానం కలిగే విధంగా మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడే బ్రాహ్మణుల పట్ల అసభ్యంగా మాట్లాడడం .హిందూ ధర్మాన్ని అగౌరవ పరిచే మాటలు మాట్లాడటం ఇది కాంగ్రెస్ పార్టీ విధానమా, లేక సామేల్ విధానమా అని ప్రశ్నించారు ఎవరికి నచ్చిన మతం వాళ్ళు ఆచరించవచ్చుఅని, కాని పరాయి మతాన్ని కించపరచడం తగదు అని అన్నారు

# మిర్యాలగూడ



# వార్త

## జాతరకు రావాలంటూ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు ఆహ్వానం

**మిర్యాలగూడ, మార్చి 15. ప్రభాతవార్త:.**



మిర్యాలగూడ మండలంలోని ఉమ్మడి కాల్వ పల్లి గ్రామంలో ఈనెల 16న నిర్వహించనున్న గంగ దేవమ్మ జాతరకు రావాలంటూ ఆదివారం యాదవ సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లను గ్రామస్తులతో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకోసారి జరిగే గంగాదేవమ్మ జాతరను యాదవులు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారని జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీర్వచనాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, కాల్వపల్లి తండా సర్పంచ్ దీరావత్ లింగానాయక్, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్, అంజయ్య, వెంకటయ్య, లక్ష్మణ్, రవి, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపం ప్రారంభం

**మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామపంచాయతీ పరిధిలోని మైనంవారి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణమండపాన్ని ఆదివారం హైదరాబాద్ సుల్తాన్ బజార్ ఏసీపీ మైనం మట్టయ్య ఆదివారం ప్రారంభించారు. గ్రామస్తుల సౌకర్యార్థం తన తండ్రి కీ.శే. శ్రీ మైనం రామయ్య పేరుతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక పూజల అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిటికెల సుజాత, ఉప సర్పంచ్ మైనం మురళి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా చీరలు పంపిణీ

**మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవా**



వాసవి క్లబ్ గ్రేటర్ ఐపిసి శత్రయ్య పద్మ 63వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆదివారం పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ చేతుల మీదుగా చీరలపంపిణీ, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీ మహిళా కార్మికులకు ఉచితంగా చీరల పంపిణీ చేయడంతో పాటు, సుమారు 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఈశ్వరమ్మ, గ్రేటర్ వాసవి క్లబ్ సెక్రటరీ చీదెళ్ల శ్రీనివాస్, సరిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల లబ్ధిదారుల పూర్తి జాబితా ప్రకటించాలి

**– హుజూర్ నగర్ టౌన్, మార్చి 15, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన 2,160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల పూర్తి జాబితాను వెంటనే ప్రకటించాలని ఫణిగిరి గుట్ట ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఫణిగిరి గట్టు వద్ద ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన పేదలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారులు 805 మంది అర్హుల లబ్ధి దారుల పేర్లను మాత్రమే విడుదల చేయ డం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణంలో అర్హత ఉన్న అనేక మంది పేదల పేర్లు జాబితాలో లేకపోవడంతో వారు ఆందోళన చెందు తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరునతో లిస్ట్ ప్రకటించి ఇండ్ల కేటాయింపు లో పూర్తి పారదర్శకత పాటించా లని ఆయన కోరారు.అలాగే ఇండ్లను రెండు విడతలుగా కేటాయిం చాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా మొదటి విడతలో 1000 మందికి ఇండ్లను మంజూరు ఇచ్చి, రెండో విడతలో మిగిలిన 1160 ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్లను



వెంటనే పరిష్కరించక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని అందులో భాగంగా ఇల్లు లేని నిరుపేదల తో కలిసి సోమవారం హుజూర్ నగర్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి మందా డి విశాల, ఉప్పతల గోవింద్, షేక్ అబ్దు ల్ రహీం, నందిపాటి సైదులు, కె రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**పాలకీడు మార్చి 15, ప్రభాతవార్త**



పాలకీడు మండలం ఎల్లాపురం గ్రామంలో దాన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెరుమళ్ళ సురేష్ పాల్గొన్నారు. బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ ఎస్బిఐ లైఫ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఖాతాలో ఉన్నవారికి భీమా ఇన్సూరెన్స్ పాలసీ గురించి గ్రామంలో యూనియన్ బ్యాంక్ సి ఎస్ పి . సి ఎఫ్ ఎల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ పెరమళ్ళ సురేష్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాలో ఉన్న వారికి ప్రతి ఒకరు వృద్ధులు వికలాంగులకు మేలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పింఛన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన యోజన పాలసీలు గురించి గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని ఈ పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు గల వారు బ్యాంకు బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే మీ తర్వాత మీ కుటుంబ సభ్యులకు భీమా సొమ్ము లభిస్తుందని తెలిపారు. గ్రామ ప్రజలందరూ వ్యక్తిగత ప్రమాద భీమా సద్వి నియోగం చేసుకోవాలి అన్నారు.

# స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం

**చింతలపాలెం ( ప్రభాతవార్త) మార్చి 15:**

విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి వారికి బోధన జరిపే స్వ పరిపాలన దినోత్సవంను మండలంలోని కిష్టాపురం గ్రామంలో పీఎం శ్రీ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు కోకల శాంతయ్య ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, మండల, జిల్లా స్థాయి, అధికారులుగా వేషధారణలను వేసుకొని పాత్రలను పోషించి అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశలోనే వివిధ ఉన్నతమైన పదవుల నిర్వహణను అనుభవంలోకి తీసుకు వచ్చే కార్యక్రమమే స్వపరిపాలన దినోత్సవమని అన్నారు. అనంతరం సాయంకాల సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమాలను వీక్షించుటకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాఠశాల ఆవరణానికి చేరి చాలా సంతోషంగా చూశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఇలాంటి కార్యక్రమలను



నిర్వహించడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎస్సై సందీప్ రెడ్డి పాల్గొని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎస్సై కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విజయలక్ష్మి, సురేష్, వీరభద్రం, ఉపేందర్, సుగుణ, రమాదేవి, నాగేంద్ర, కనక మహాలక్ష్మి, స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టోత్తర శతకళాషిభిషేక మహోత్సవం

**మేళ్ళచెరువు మార్చి 15 ప్రభాతవార్త:**

స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగరాకాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయములో



ఆదివారం 28వ కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి, ఆహోబిల జీయర్స్వామి, దేవనాధజీయర్స్వామి ప్రత్యక్షపర్యవేక్షణలో 108 కలషములతో అష్టోత్తర శతకళాషిభిషేక మహోత్సవం శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, మంగళహారతులు, ఋత్విక్ సన్మానము, పల్లకీసేవలు, గుడిసేవలు, వివిధసాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు, శ్రీకుమారి, మునగాల రామమోహన్రావు, అరుణ, యరబెల్లి మురళిమోహనరావు, పటేల్, కాచవరపు బాబురావు నిర్మల, సుధాకర్రావు, విజయలక్ష్మి, నందనమూడి శ్రీనివాసరావు, అనురాధ, శ్రీరామ్, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, ముడుంబై వెంకట క్రిష్ణమాచార్యులు, రంగనాధా చార్యులు, మధుసూధనాచార్యులు, కల్వకుంట్ల వరప్రసాదాచార్యులు, రంగరాజ భట్టర్ స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామివారి శిష్యబృంధం, షంశాబాద్ వేదపాఠశాల విద్యార్థులు, పరిశ్రమ అన్నివిభాగాఅధికారులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ సిబ్బందికి ఆరోగ్య శిబిరం

**నేరేడుచర్ల మార్చి 15 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ కొణతం వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పురపాలక సంఘ కార్యాలయం లో పారిశుద్ధ సిబ్బందికి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు, బస్తీ దావకాన వేద్యాధికారి జె సాయిరాం సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు , కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్ , అబ్దుల్ కలీం మహమ్మద్ , బొలిశెట్టి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, తాళ్ళ సురేశ్ రెడ్డి , ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్ పి లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఉచిత మధుమేహ రక్త పోటు పరీక్షా శిబిరం

**నేరేడుచర్ల మార్చి 15 ప్రభాతవార్త**



నేరేడుచర్లలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కోటయ్య గూడెం గ్రామంలో ఉచిత మధుమేహ రక్తపోటు పరీక్ష శిబిరాన్ని నిర్వహించి పరీక్షలు చేశా రు, ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండేడి సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. లయన్స్ క్లబ్ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందుంటుందని, కంటి వైద్య శిబిరాలు, గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సమాజానికి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ లయన్ మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం



**నేరేడుచర్ల మార్చి 15 ప్రభాతవార్త** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని దిర్శించర్ల గ్రామ పంచాయతీ సిబ్బందిని గ్రామ సర్పంచ్ బుర్రి శ్రీనివాస్ శాలవాలతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నన్నెపంగ నరేష్, వార్డు సభ్యులు కనకరాజుల రాంబాబు, జొన్నలగడ్డ సైదులు, సట్టు కృష్ణవేణి, లక్ష్మినారాయణ ఉన్నారు.

# ఉచిత వైద్య పరీక్షల శిబిరం,సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట,మార్చి15,ప్రభాతవార్త:**



పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది తెలిపారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యసూచనలు,అందించారు.అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూకష్టపడి,పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో వారి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. అందువల్ల వారి ఆరోగ్యం కాపాడటం కూడా మున్సిపాలిటీ బాధ్యతగా భావిస్తున్నామని,తెలిపారు.పారిశుధ్య కార్మికులు రోజువారీ పనుల్లో భద్రతా నియమాలను పాటిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. అవసరమైనప్పుడు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వారి ఆరోగ్య రక్షణ కోసం ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అవసరమన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మున్సిపాలిటీ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఇలాంటి వైద్య శిబిరాలను తరచూ నిర్వహిస్తూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తామని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలుతీసుకుంటామని, చెప్పారు.సిబ్బందికి మందులు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిఎచ్. హన్మంతరెడ్డి,వైస్ ఛైర్మెన్ యం. డి. షఫీ ఉల్లా, 40 వ వార్డు కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి, శానిటేరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్‌వైద్య ,అధికారులు,సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందు ధర్మాన్ని అవమానించడం ఎమ్మెల్యే మందుల సామేల్ కు తగదు

**తుంగతుర్తి. మార్చి 15. పభాతవార్త:**

హైదరాబాదులోని గాంధీ భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామేల్ హిందూ ధర్మానికి అవమానం కలిగే విధంగా మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడే బ్రాహ్మణుల పట్ల అసభ్యంగా మాట్లాడడం ఎంత మాత్రం తగదని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు అన్నారు . ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ శాసన సభ్యుడు హిందూ మతం కానందున హిందూ ధర్మాన్ని అగౌరవ పరిచే మాటలు మాట్లాడటం ఇది కాంగ్రెస్ పార్టీ విధానమా, లేక సామేల్ విధానమా అని ప్రశ్నించారు ఎవరికి నచ్చిన మతం వాళ్ళు ఆచరించవచ్చుఅని, కాని పరాయి మతాన్ని కించపరచడం తగదు అని అన్నారు ఎమ్మెల్యే వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు వేదికల మీద విషయ పరిజ్ఞానం లేకుండా ఏది పడితే అది మాట్లాడితే నవ్వుల పాలు కావాల్సి వస్తుందని అన్నారు



## మట్టి మనుషులకు పోరు నేర్పిన మహనీయుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి.

**తుంగతుర్తి. మార్చి 15.ప్రభాతవార్త:**



తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి మట్టి మనుషులకు పోరు నేర్పిన మహనీయుడు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బి ఎన్ స్థూపం వద్ద ఆయన 104 జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ భూమికోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన మహనీయుడు బి ఎన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి అభిమానులు గుండ గాని దుర్గయ్య ,తునికి సాయిలు , పూసపెల్లి యాదగిరి.బై రోజు సోమ నరసయ్య , కోరుకోప్పుల వెంకన్న ,ఉప్పుల నాగమల్లు , తడకమల్ల రవికుమార్ ,మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మందుల సామెల్ బ్రాహ్మణులను హిందువులను ఉద్దేశించి చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**తుంగతుర్తి . మార్చి 15.ప్రభాతవార్త:**

అర్చకులను బ్రాహ్మణులను హిందువులను ఉద్దేశించి ఎమ్మెల్యే మందుల సామేలు చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అర్చక సంఘం నాయకులు కాటూరి రామా చార్యులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ హిందూ ధర్మం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయనతోపాటు రామశర్మ ,తిరుపతి చార్యులు ,నాగరాజు ,గంగు సత్యం ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణలో ఎమ్మెల్యే

**మోతె, మార్చి 15 ప్రభాత వార్త..**



మోతె మండలం లోని మామిళ్లగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గుండెపురి సైదమ్మ-వెంకన్న మనవరాళ్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం సూర్యాపేటలోని జె ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పి. పుల్లారావు, కాంగ్రెస్ నాయకులు గురువారెడ్డి, నంద్యాల అరుణ, ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## జ్ఞాపకాల జాతరగా మారిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**జాజిరెడ్డిగూడెం మార్చి 15 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం జడ్పిహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలో 1995-96 విద్యాసంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు 30 సంవత్సరాల అనంతరం ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఈ సందర్భంగా అప్పట్లో తమకు బోధించిన ఉపాధ్యాయులు హెడ్‌మాస్టర్ రంగారెడ్డి, తెలుగు పండితులు బిక్షమయ్య, హిందీ పండితులు సత్తయ్య, మోహన్‌రెడ్డిని శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుంభం యాగయ్య, జలంధర్, శివరాజు, సోమనాథం, వెంకన్న,శ్రీను, మచ్చ నరసయ్య, రాజు అయ్యవారు, పరశురాములు, లక్ష్మి ్మ, మంజుల, మంగమ్మ, రమేష్, సైదులు, నాగరాజు, సోమయ్య, లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులను సన్మానించిన సోమేష్

**తిరుమలగిరి మార్చి 15 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండల ఆర్యవైశ్య కమిటీ నూతనంగా ఆదివారం నాడు ఎన్నుకున్నారు తిరుమలగిరి మండల అధ్యక్షులు తాటిచెట్టి రమేష్ తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు తునికి పాటి రాంబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వీరిని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో శ్రీధర్ గబ్బెడ సంపత్ కుమార్ తిపిరిశెట్టి లక్ష్మణ్ బొక్క శ్రీనివాస్ వీర ప్రసాద్ సందీప్ ప్రసాద్ ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘం కమిటీ ఎన్నిక

**తిరుమలగిరి మార్చి 15 ప్రభాతవార్త.**





తిరుమలగిరి మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శి కోశాధికారుల ఎన్నిక జరిగింది తిరుమలగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా తాటిశెట్టి రమేష్ ప్రధాన కార్యదర్శిగా దారం వెంకన్న కోశాధికారిగా హయగ్రీవ మూర్తి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా తునికి పాటి రాంబాబు ప్రధాన కార్యదర్శిగా ఎర్రం వెంకన్న కోశాధికారిగా కామిశెట్టి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఎన్నికల పరిశీలకులుగా దామర కృష్ణమూర్తి వసుపర్తి సత్యనారాయణ వ్యవహరించినారు ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు సామాంజనేయులు అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో తిరుమలగిరి పట్టణ ప్రముఖులు మరియు మండల ప్రముఖులు పాల్గొని ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు ప్రతి ఒక్క ఆర్యవైశ్య సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్యాస్ కొరత నివారించి పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

**తుంగతుర్తి. మార్చి 15. ప్రభాతవా**

గ్యాస్ కొరత లేకుండా నివారించాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బీజేపీ. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి ప్రజలపై అధిక భారాలు మోపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు జటంగి రవి, మండల నాయకులు మల్యాల రాములు ,మాజీ ఎంపీటీసీ ఎలేజర్, మాజీ సర్పంచ్ జటంగి మల్లమ్మ,మల్లయ్య,నాయకులు శ్రావణ్,సామెల్, విజయ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కాన్షిరాం ఆశయాలను సాధించాలి

**చౌటుప్పల్, మార్చి 15 ప్రభాతవా**

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ కృష్ణ పిలుపునిచ్చారు. కాన్సిరాం 92వ జయంతి వేడుకలను చౌటుప్పల్ మండలంలో ఆదివారం పార్టీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఎస్పి నేతలు శ్రీరామ్ కృష్ణ, సుభాష్ చంద్రబోస్ లు మాట్లాడుతూ నూటికి 85 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారం కావాలని చెప్పి పోరాడి రాజ్యాధికారం సాధించిన ఘనత మహనీయుడు కాన్సిరాం కే దక్కిందని అన్నారు. కాన్సీరామ్ ఆశయాలను సాధించేందుకు ఆయన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, నాయకులు కట్టెల లింగస్వామి, సుక్క అర్జున్, బద్రి గాలయ్య, బోయ అంబేద్కర్, సంపత్, బోదుల ప్రశాంత్, బీసీ సంఘం నాయకులు కంచర్ల జంగయ్య పాల్గొన్నారు.

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీర్ల

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది ఎం ఏ రహీం ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందుకు ఆయన హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం, సేవాభావం, ఆత్మశుద్ధి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తూ పరమాత్మను ప్రార్థించడం ద్వారా మనసుకు శాంతి, సమాజానికి ఐక్యత కలుగుతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం మన సంస్కృతి ప్రత్యేకత అని తెలిపారు. భిన్న మతాలు, భిన్న సంప్రదాయాలు ఉన్నప్పటికీ మనందరం ఒకటే అన్న భావనతో సామరస్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.



రంజాన్ పర్వదినం సమాజంలో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం మరింత పెరగాలని ఆకాంక్షి స్తూ ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, అడ్వొకేట్ రహీంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు , స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

**భువనగిరి రూరల్ ప్రభాతవార్త**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయమని తోటకూరి విజయలక్ష్మి ్మ వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక 12 వార్డ్ లో పద్మ బిక్షపతి నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ తోటకూరి విజయ లక్ష్మి ్మ వెంకటేష్ యాదవ్ హాజరై నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తాంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి పేద వాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని అన్నారు. మున్సిపల్ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త**

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని మెయిన్ బజార్ మసీదులో 36వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాట్లాడారు. రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అడావతు అశోక్ నాయక్, నాయకులు మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, కోడి రెక్క ఇంద్ర కుమార్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ టీకాల దినోత్సవం

**మోత్కూర్, మార్చి 15 ప్రభాతవార్త:**



ప్రజారోగ్య పరిరక్షణలో టీకాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ దేశవ్యాప్తంగా నేడు (మార్చి 16న) జాతీయ టీకాల దినోత్సవం జరుపుకుంటున్నారు. ప్రాణాంతక అంటువ్యాధులను అడ్డుకోవడంలో టీకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరినీ అనేక ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షి ంచే సమర్థవంతమైన ఆయుధంగా టీకాలు నిలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పోలియో, మీజిల్స్, డిఫ్తీరియా, టెటానస్, హెపటైటిస్ వంటి అనేక వ్యాధులను నియంత్రించడంలో టీకాలు అత్యంత కీలకంగా నిలిచాయి. వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా సమాజంలో వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో కూడా టీకాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో 1995లో ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమం తరువాత టీకాల కార్యక్రమం మరింత విస్తృతమైంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఉచిత టీకాల కార్యక్రమాల ఫలితంగా పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని దేశం నుంచి పూర్తిగా నిర్మూలించగలిగారు. చిన్నపిల్లల్లో వచ్చే అనేక అంటువ్యాధులను నివారించడంలో టీకాలు కీలకంగా మారాయి. ఇప్పటికీ కొంతమంది ప్రజల్లో టీకాలపై సరైన అవగాహన లేకపోవడం, నిరక్ష ్యం చేయడం వంటి పరిస్థితులు సమాజంలో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సిబ్బంది నిర్వహించే టీకా కార్యక్రమాలకు ప్రజలు సహకరించడం అత్యంత అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ప్రభుత్వం సూచించిన షెడ్యూల్ ప్రకారం తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంటున్నారు. టీకాలు శాస్త్రీయంగా నిరూపితమైన ఆరోగ్య రక్షణ సాధనాలని నిపుణులు చెబుతున్నారు. అపోహలు, అనవసర భయాలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరూ టీకాల ప్రాముఖ్యతను గుర్తించి వాటిని తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. జాతీయ టీకాల దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి టీకాలు ఎంత అవసరమో ప్రతి ఒక్కరూ గుర్తించాలని వైద్య నిపుణులు పేర్కొన్నారు.




## సిబిఐ మాజీ డైరెక్టర్ ను కలసిన బాలచందర్ గౌడ్



**బీబీనగర్, మార్చి15 ప్రభాతవార్త:**

సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీ ్మనారాయణ ను ఆదివారం బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామానికి చెందిన డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, దీపక్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాడూరి బుచ్చిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

**చౌటుప్పల్, మార్చి 15ప్రభాతవార్త:**



చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి ఆదివారం చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో వారి నివాసానికి వెళ్లి తాడూరి బుచ్చిరెడ్డి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఊజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, బచ్చనగోని గాలయ్య, కలకొండ సంజీవ, మాజీ సర్పంచ్ పొట్ట సత్యం, కొండూరి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెంచల శ్రీనివాస్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ

**భువనగిరి రూరల్ మార్చి 15 ప్రభాతవార్త**

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మహా అభియాన్ 2026 శిక్షణ శిబిరం స్థానిక భువనగిరి పట్టణం లోని వెన్నెల కళాశాల లో ఆదివారం అభియాన్ జిల్లా కన్వీనర్ కొప్పుల యాదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూపార్టీ సిద్ధాంతాలు, వ్యవస్థాపక విలువలు, సంస్థాగత బలోపేతం, సేవా కార్యక్రమాలపై స్పష్టమైన మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి , పట్నం శ్రీనివాస్, కౌన్సిలర్లు వందేటి సుచరిత, బండారు స్వర్ణలత, భోజన శారద, జిల్లా సెక్రెటరీ వైజయంతి, జిల్లా కోశాధికారి గుజ్జా సోమ్ నరసయ్య , పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, పట్నం కపిల్ , జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ , కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు పాల్గొన్నారు.



## ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ పఠనం పూర్తి...

### ముస్లిం మత గురువులకు, అబ్దుల్ రహీం మోలానాలకు సన్మానం



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 15, ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసంలో షబ్బే ఖాదర్ 25వ రాత్రి ఖురాన్ పఠనం పూర్తి చేసిన సందర్భంగా ముస్లిం మత గురువులు, మోలానా అబ్దుల్ రహీం కు స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేకంగా సన్మానించి ఆదివారం అభినందించారు ఈ సందర్భంగా పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కఠోర దీక్షతో ఉపవాసాలు ఉంటూ తరాబి నమాజ్ లో ఖురాన్ గ్రంథం మొత్తం చదువుతూ రంజాన్ 25 రాత్రి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎండీ అజీజ్ పాషా, నవాబ్ జానీ, ఎండీ సత్తార్, లైటింగ్ జానిమియా ఖాజా, ఖాసీం రసూల్ పాషా దస్త గిరి, ఎస్ కే రఫీ, మహబూబ్ జా నీ,ఫయాజ్, ఉద్దండు ఇస్మాయిల్, ఖలీద్, ఖదీర్ భాయ్ నాగులు, యూసుఫ్,తదితరులు పాల్గొన్నా రు .

## వృద్ధాశ్రమంలో ఘనంగా ముకేశ్ పుట్టినరోజు వేడుకలు

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 15



సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్న విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ చైర్మన్ బొల్లగొని ముకేశ్ జన్మదిన వేడుకలు ఆదివారం నార్కట్‌పల్లిలో సేవా కార్యక్రమాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆడంబరాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే విధంగా పుట్టినరోజును జరుపుకోవాలని భావించిన ముకేశ్ , స్థానిక వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు ప్రత్యేకంగా భోజనం ఏర్పాటు చేసి, స్వయంగా వారికి వడ్డించి వారి ఆశీస్సులు పొందారు. పెద్దలతో కొంతసేపు ముచ్చటిస్తూ వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని, అవసరమైన సహాయం అందించేందుకు కూడా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ముకేశ్ మాట్లాడుతూ,"పుట్టినరోజు రోజున ఆడంబరాలకు ఖర్చు చేయడం కంటే అవసరమైన వారికి సహాయం చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ముఖ్యంగా పెద్దల ఆశీస్సులు తీసుకోవడం నాకు మరింత సంతోషాన్ని కలిగించింది. విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో కూడా పేదలకు, అవసరమైన వారికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముకేశ్ కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని వృద్ధులతో సమయం గడిపారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు ముకేశ్ ను అభినందిస్తూ ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

## ఎంజియూ డిగ్రీ బ్యాక్లాగ్ విద్యార్థులకు పరీక్షలు.

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 15** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ బ్యాక్లాగ్ విద్యార్థులకు చివరి అవకాశంగా నిర్వహించనున్న పరీక్షలు మార్చి 17 నుండి ప్రారంభం కానున్నట్లు ఎంజియు పరీక్షల నియంత్రణ అధికారి డా జి ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నీలగిరి డిగ్రీ మరియు పిజి కళాశాల నల్లగొండ పరీక్ష కేంద్రంగా ఈ బ్యాక్లాగ్ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, డిగ్రీ రెండు మరియు మూడవ సంవత్సరం పరీక్షలను మధ్యాహ్నం రెండు గంటలనుండి ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల పూర్తి వివరాలను ఎం జి యు వెబ్ సైట్ లో పొందుపరిచినట్లు అలానే సంబంధిత కళాశాలలను సంప్రదించవలసినదిగా ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం కల్పించిన ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకొనుటకు 926 మంది విద్యార్థులు పరీక్ష రుసుము చెల్లించినట్లు ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ టి 20 క్రికెట్ కు ఎంపికైన బొబ్బ భరత్ రెడ్డి..

### ప్రత్యేకంగా అభినందించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 15, ప్రభాత వార్త :** పట్టుదలతో కష్టపడి సాధన చేస్తే ఏ రంగంలోనైనా రాణించవచ్చని నిరూపించాడు హుజూర్ నగర్ కు చెందిన యువకుడు బొబ్బ భరత్ రెడ్డి. హుజూర్ నగర్ గల్లీ క్రికెట్ తో మొదలై అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు. ప్రస్తుతం నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసి యేషన్ నుంచి ప్రాతి నిధ్యం వహిస్తున్న బొబ్బ భరత్ రెడ్డి ఈనెల 15వ తేదీ నుంచి శ్రీలంకలో జరిగే అంత ర్జాతీయ స్థాయి ఓపెన్ కేటగిరి టి 20, వన్డే క్రికెట్ పోటీలకు ఎంపికయ్యా డు. భరత్ రెడ్డి తల్లిదండ్రులు భాస్కర్ రెడ్డి, నిర్మల ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు కాగా అతనికి క్రికెట్ పై ఉన్న మక్కువను చూసి ప్రోత్సహించడం విశేషం. డిగ్రీ పూర్తి చేసిన భరత్ గత ఏడేళ్లుగా బుచ్చి బాబు, ఇంద్రశేఖర్ రెడ్డి అనే కోచ్ ల వద్ద క్రికెట్ లో శిక్షణ తీసుకుంటూ . మంచి సాధనతో బౌలర్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు.భరత్ రెడ్డి ఇప్పటివరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలతోపాటు పలు టోర్నమెంట్లలో 100 కు పైగా వికెట్లు తీసి తన సత్తా చాటాడు. హైదరాబాద్ కు చెందిన భారత్ స్టార్ట్ బౌలర్ సిరాజ్ ను ఆదర్శంగా తీసుకుని మంచి బౌలర్ గా రాణిస్తు భరత్ భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టుతో పాటు ఐపీఎల్ లో చోటు సాధించడమే ధ్యేయంగా శ్రమిస్తున్నాడు. అందులో భాగంగానే ఈ నెల 15 నుంచి క్రికెట్ లో తన సత్తా చాటేందుకు శ్రీలంక వెళుతున్న భరత్ రెడ్డి ని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి ఆల్ ది బెస్ట్ చెప్పారు. హైదరాబాద్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన భరత్ రెడ్డిని క్రికెట్ లో మంచి ప్రతిభ కనబరిచి హుజూర్ నగర్ తో పాటు పాటు సూర్యా పేట, నల్లగొండ జిల్లా లకు, తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించి అభినందించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై అసెంబ్లీలో ప్రకటించాలి

పాలకీడు మార్చి,15, ప్రభాతవార్త



పాలకీడు మండలం తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం శూన్య పహాడ్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నక్కా శ్రీనివాస్ శనివారం రోజు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఈ హామీల అమలుకు సంబంధించిన స్పష్టమైన కార్యచరణ ప్రణాళికను ప్రకటించాలని ఉద్యమకారుడు నక్కా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పెన్షన్లు మరియు ఇతర సంక్షేమ పథకాలు అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పలుమార్లు హామీలు ఇచ్చిందని వారు గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు ఆ హామీల అమలులో గణనీయమైన పురోగతి కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అందువల్ల వారి సమస్యలను వెంటనే పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలోనే ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి, ఇంటి స్థలాలు మరియు పెన్షన్ల అమలుకు స్పష్టమైన కార్యచరణ ప్రకటించాలని వారు కోరారు. ఇలా చేస్తే ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని, వారి త్యాగాలకు సరైన గౌరవం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. లేకపోతే ఉద్యమకారులు మరోసారి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు డిమాండ్ చేశారు.

## పరిమళించిన మానవత్వం..

### అనాథలైన బిడ్డలకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 15** కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన మానవత్వం ఉందని నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1995-1996 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు మరోసారి చాటిచెప్పారు. పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన జాల హేమలత ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆమె బిడ్డలు అనాథలుగా మిగిలిపోయారు. నాలుగేళ్ల క్రితం వారి తండ్రి జాల పరమేష్ మరణించగా, ఇప్పుడు తల్లి కూడా దూరమవ్వడంతో ఆకుటుంబం తీవ్ర విషాదంలో మునిగి పోయింది.ఈ విషాద పరిస్థితిని తెలుసుకున్న 1995-96 బ్యాచ్ సీనియర్ విద్యార్థులు మానవత్వంతో స్పందించారు. తమకంటే జూనియర్ అయిన జాల పరమేష్ కుటుంబ పరిస్థితిని గుర్తించి, ఆ కుటుంబానికి భరోసా కల్పించాలని నిర్ణయించుకున్నారు."మేమున్నాం" అంటూ ముందుకొచ్చి తమ వంతు సహాయంగా రూ.41,500 ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. ఆదివారం హేమలత దశదిన కర్మ సందర్భంగా ఆమె బిడ్డలకు ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేశారు. కష్టకాలంలో ఆపన్నహస్తం అందించిన సీనియర్ విద్యార్థుల చొరవను స్థానికులు అభినందించారు. వారి మానవత్వానికి ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన సీనియర్ బ్యాచ్ మిత్రులు మట్టపల్లి నాగరాజు, బైరోజు రవి, కొప్పు నాగరాజు, కట్టంగూర్ సత్యనారాయణ, మైల ఐలయ్య, కుంచయ్య దాసు, నాగ మహేష్ కుమార్ తదితరులు పాల్గొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి సహాయ కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని స్థానికులు పేర్కొన్నారు.



## బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్ తృతీయ వార్షికోత్సవ వేడుకలు

### హాజరుకానున్న అంతర్జాతీయ అదనపు అధ్యక్షురాలు

### పలువురు ప్రముఖులు

**బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త:** బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్ మూడో వార్షికోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సెంటర్ డైరెక్టర్లు బి.కె.రాజ్ కుమారీ, బి. కె సునీత ఒక ప్రకటనలో తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహదేవ్ పూర్ గ్రామ పరిధిలో ఉన్న సైలెన్స్ రిట్రీట్ సెంటర్లో గత 3 ఏళ్లుగా వేలాది మంది అన్ని వర్గాల ప్రజలకు ప్రశాంతతఆరోగ్యం కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. తృతీయ వార్షికోత్సవానికి మౌంట్ అబూ నుంచి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ అదనపు అధ్యక్షురాలు జయంతి దీదీ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి నిర్వహిస్తున్న వేడుకల్లో సామూహిక ధ్యానం, ఆధ్యాత్మిక ప్రవచనం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజయోగ మెడిటేషన్ ద్వారా మానసిక,శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించే ఎగ్జిబిషన్ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకలకు బ్రహ్మకుమారీ సభ్యులు, యోగసాధకులు హాజరు కావాలని రిట్రీట్ సెంటర్ డైరెక్టర్ బి.కె. రాజ్ కుమారీ విజ్ఞప్తి చేశారు.



# మౌలిక వసతులు లేక ప్రయాణికుల అవస్థలు

**తాగునీటి కోసం బోర్‌వాటర్ ఆశ్రయం**

**పరిశుభ్రంగా మారిన టాయిలెట్లు**

**మోత్కూర్, మార్చి 15 ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కొత్త బస్టాండ్ నేడు అధికారుల నిరక్ష్యాన్లికి గురవుతోంది. ఒకప్పుడు దాతల సహకారంతో ప్రజల అవసరాల కోసం ఏర్పడిన ఈ బస్టాండ్, ప్రస్తుతం వసతుల లేమితో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, ఈ బస్టాండ్ నుంచే తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఈ ప్రాంతం నుండి ఆర్టీసీకి భారీగా ఆదాయం సమకూరుతున్న ఈ బస్టాండ్ పై అధికారులు వివక్ష చూపుతున్నారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవడమే కాకుండా, ఇప్పటికే ఉన్న సదుపాయాలను కూడా నిరక్ష్యంగా వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ బస్టాండ్ నుంచి తొర్రూర్, సూర్యాపేట, జనగాం, నల్గొండ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ వంటి ప్రధాన డిపోలకు చెందిన బస్సులు నిరంతరం రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే ఇంతటి రద్దీ ఉన్న బస్టాండ్‌లో ప్రయాణికులు కూర్చునేందుకు సరైన కుర్చీలు కూడా లేకపోవడం ఆందోళనకరం. ఉన్న కుర్చీల్లో చాలావరకు విరిగిపోయాయి. మరికొన్ని తుప్పు పట్టి ఉపయోగించలేని స్థితికి చేరాయి. దీంతో ప్రయాణికులు నిలబడలేక సిమెంట్ పిల్లర్ దిమ్మలపై కూర్చొని బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండాకాలం కావడంతో పరిస్థితి మరింత కష్టంగా మారింది. బస్టాండ్‌లో ఫ్యాన్ల సదుపాయం లేకపోవడంతో ప్రయాణికులు ఉక్కపోతలోనే బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. ముఖ్యంగా తాగునీటి సమస్య ప్రయాణికులను తీవ్రంగా వేధిస్తోంది. బస్టాండ్ ఆవరణలో అధికారులు రక్షిత మంచినీటి సదుపాయం కల్పించలేదు. ప్రయాణికులు గత్యంతరం లేక బోర్‌వెల్ నీటినే వినియోగిస్తున్నారు. ఆ నీరు కూడా తాగడానికి వీలు లేకపోవడంతో ప్రజలు అధిక వాటర్ బాటిళ్లు కొనుగోలు చేస్తున్నారు. అక్కడ విక్రయించే నీటి బాటిల్ నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాసిరకం బ్రాండ్ల నీటిని విక్రయిస్తూ ప్రయాణికుల ఆరోగ్యంతో వ్యాపారులు ఆడుకుంటున్నా, పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బస్టాండలోని టాయిలెట్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. సరైన నిర్వహణ లేక అవి అపరిశుభ్రంగా మారాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బస్టాండ్ ఆవరణ అంతా







చెత్తాచెదారంతో నిండిపోయింది. చెత్త పేరుకుపోవడంతో దోమల ఉధృతి పెరిగింది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో క్యాంటీన్ నుంచి వచ్చే వ్యర్థజలాలు నిలిచిపోతూ దుర్వాసన వస్తుంది. పందులు సంచరిస్తున్న పరిస్థితి నెలకొంది. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం లేకపోవడంతో ప్రయాణికులు తమ వాహనాలను బస్టాండ్ లోపలికి వెళ్లేదారిలో నిలిపేస్తున్నారు. దీనివల్ల బస్టాండ్‌లోకి వెళ్లే ప్రయాణికులకు అంతరాయం కలుగుతోంది. బస్సుల రాకపోకల వివరాలు తెలియజేసే కంట్రోల్ కూడా అందుబాటులో లేకపోవడంతో ఏ బస్సు ఎప్పుడు వస్తుందో తెలియక ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారు. అధికారుల ఈ నిరక్ష్య వైఖరిని ఖండిస్తూ, తక్షణమే స్పందించి బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించాలని, పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

**మాడుగులపల్లి ,మార్చి 15**



**ప్రభాతవార్త**

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దళిత ,వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన మహానేత మాన్యశ్రీ కాన్సిరామ్ స్ఫూర్తితో బహుజన ులందరు ఏకం కావాలని, బహుజన రాజ్యం సాధించాలని డిఎస్పి ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జిల్లా నగేష్ అన్నారు. ఆదివారం కాన్సిరాం 92వ జయంతి సందర్భంగా మండల కేంద్రం లో అయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల నుండి స్ఫూర్తి పొంది న కాన్సీ రామ్ సమాజంలో మార్పు కోసం ఉద్యమించారని, ఓటు మనది, సీటు మీదా..అనే నినాదంతో 1984లో బిఎస్పీ ని బహుజన సమాజ్ పార్టీ నీ స్థాపించి, రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. సామాజిక న్యాయం కాకూడదు... సామాజిక పరివర్తన కావాలని అన్నారు.

# కన్నులు పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము





**చౌటుప్పల్, మార్చి15 ప్రభాతవా**

చౌటుప్పల్ పట్టణం లోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆదివారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, ఎదుర్కోళ్ళు, ఉదయం 1130 ని లకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవము అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు, వైస్ చైర్మన్ గోశిక వినయ్, దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి ఎలకరాజు నాగరాజు (మల్లేష్), ఉష్కాగుల శ్రీనివాస్, తూర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, తొర్పునూరి మల్లేష్ గౌడ్, గట్టు పవన్, నకిరేకంటి శ్రీశైలం, ఉదరి మారయ్య ఉదరి యాదయ్య, చెవగొని మహేష్, జక్కర్తి శేఖర్, నల్ల పర్వతాలు, ఉయ్యాల పల్లవి, గంగిరెడ్డి నాగలక్ష్మి ృ, బత్తుల శ్రీశైలం గౌడ్, మంచికంటి భాస్కర్, గుజ్జల సురేందర్ రెడ్డి, అన్నెమోని గోవిందరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు బత్తుల విప్లవ గౌడ్, కాసుల వెంకటేష్, బాల్యం వెంకటాచలపతి, నల్ల గణేష్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా వార్షికోత్సవం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**హాలియా ప్రభాతవార్త మార్చ్ 15**

హాలియా పట్టణంలోని టైమ్ స్కూల్ - సాయి ప్రతాప్ నగర్ శాఖలో వార్షికోత్సవం చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాలియామున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారుల ప్రతిభను అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ మరియు జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. టైమ్ స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి సంస్కారాలను అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న విద్యాసంస్థగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ....హాజరై విద్యార్థులను అభినందించారు. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. టైమ్ స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు సంస్కారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాలియా మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి అనుముల లీనివీ ముచెర్ల శ్రీనివాస్, ప్రత్యేక ఆహ్వానితులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. యజమాన్యం....అదే విధంగా కార్యక్రమానికి హాజరైన సి.ఐ. సతీష్ రెడ్డి కౌన్సిలర్ శ్రీదేవి కరుణసాగర్ చెరుపల్లి ముత్యాలు టైం స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్.... మందా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...... విద్య విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ముందుండేలా పాఠశాల ప్రతిష్టాత్మక చర్యలు తీసుకుంటుందని అన్నారువార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు అందించిన నృత్యాలు, పాటలు, నాటికలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ముఖ్యంగా చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుని తల్లిదండ్రులు అతిథుల ప్రశంసలు అందుకున్నాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన చిన్నారులకు ప్రతీకగా గ్రాడ్యుయేషన్ గౌన్స్ ధరింపజేసి సర్టిఫికెట్లు అందజేశారు. వారి భవిష్యత్తు విద్య ప్రయాణం విజయవంతంగా సాగాలని అతిథులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ఆనందోత్సవాలతో మరియు విద్యార్థుల ప్రతిభతో నిండిపోయింది.



## యాదగిరిగుట్టలో మాదిగ భవన్ ఏర్పాటుకు కృషి చేయాలి



**తుర్కపల్లి, మార్చి 15 ప్రభాతవా ర్త**

యాదగిరిగుట్టలో మాదిగ భవన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ అన్నారు .ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం పనిచేస్తున్నటువంటి ఉద్యమకారులకు గుట్ట పైన ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరేళ్ల రమేష్, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య, గుర్రం మహేందర్, బొట్ల శ్రీనివాస్, చల్లూరు యాదగిరి, ముద్దేపాక కృష్ణ, ఇటిక్యాల బాలరాజు, పాల్గొన్నారు

## రాజపేట ఎంపీడీవో, ఏపీఓలకు షోకాస్ నోటీసులు

### టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు?



**రాజాపేట మార్చి 15 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి ఆర్ డి ఓ పి డి నాగిరెడ్డి రాజపేట ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ కర్ణాకర్ లకి షోకాస్ నోటీసులు, జాతీయ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్,, రాజాపేట ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి ల పై సస్పెన్షన్ వేటు పడినట్లు తెలిసింది. ఈనెల 13వ తేదీన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ ఆకస్మిక సందర్శన సందర్భంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. ప్రభుత్వ ఆసుపత్రి గురుకుల విద్యాలయం తోపాటు నర్సరీ ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. నర్సరీ నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి అక్కడే అసహనం వ్యక్తం చేశారు. పాదులు సరిగా తీయకపోవడం, మొక్కలకు నీరు పోయకపోవడం మొక్కల చుట్టూ చెత్త చెదారం ఉండడం గమనించిన కలెక్టర్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో డిఆర్డిఓ పిడి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఉచిత కంటి సర్జరీ శిబిరం విజయవంతం

**అనంతగిరి మార్చి 15 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్యశిబిరం విజయవంతమైంది.స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు,లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో మాజీ సర్పంచ్ గద్దె రామారావు జ్ఞాపకార్థంగా కోదాడ ఎస్వీ విద్యాలయ వైస్ చైర్మన్ గద్దె రఘు ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 170 మందికి పరీక్షలు నిర్వహించి,దృష్టిలోపం ఉన్నవారికి ఉచితంగా మందులు,కంటి అద్దాలు పంపిణీ చేశారు.అవసరమైన వారికి ఐవోఎల్ ఆపరేషన్లు చేస్తామని డాక్టర్లు తెలిపారు.ఈ సందర్భంగా శిబిరం ఏర్పాటు చేసిన గద్దె రఘును పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చారుగుండ్ల ప్రవీణ,రాజశేఖర్,ఒరుగంటి కిట్టు,వంగవీటి రంగారావు,కాళంగి వెంకటేశ్వర్లు,డోగుప్రతి హైమావరహి, డోగుపత్రి శ్రీనివాసరావు,మాజీ సొసైటీ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు,గద్దె శివరామకృష్ణ,కొల్లు సుబ్బారావు,చుండూరు మురళి,దాములూరి మురళి,గుండ్లపల్లి వెంకన్న,బుర్రా నాగమల్లేశ్వరరావు,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలే దేశ ప్రగతికి సోపానాలు



**ఆలేరు , మార్చి 15, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలో చదివిన ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకొని దేశానికి సేవ చేస్తున్నారని టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం టంగుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని కోరారు. పాఠశాల విద్యార్థుల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని, పాఠశాల పురోగతికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం రమాదేవి, పాఠశాల భవన దాత ఎలగందుల లక్ష్మీనారాయణ ,మాజీ సర్పంచ్ ఎలగందుల వెంకటేశ్వర్లు, మహేందర్, రామన్న, జూకంటి బాబు, టంగుటూరు గ్రామస్తులు సీనియర్ ఉపాధ్యాయులైన రమేష్ , ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీనివాస్, మహమ్మద్ ఖాజా అలీ, కోరుకొప్పుల వెంకటేష్ గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మోటకొండూర్, మార్చి 15, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో మార్చ్ 23 భగత్ సింగ్ ,రాజ గురువుదేవ్, సుకదేవు ల 95 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో గోడ పత్రికలను ఏ ఐ వై ఎఫ్ అఖిల భారత యువజన సమైక్య మండల అధ్యక్షులు కార్యదర్శులు బీరకాయల మధు ,గొట్టిపాముల సునీల్ కుమార్ లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్రం అంటే అధికారం మార్పిడి కాదు అందరికీ విద్యా వైద్యం ఉద్యోగం స్వేచ్ఛ అని నినాదం ఇస్తూ ఉరికోయ్యలను ముద్దాడిన నాయకులు భగత్ సింగ్ అని కొనియాడారు. డ్రగ్స్ మత్తు పదార్థాలను వ్యతిరేకిస్తూ యువకవి గాయకులకు సమ్మేళన వ్యాసరచన పోటీలు రక్తదాన శిబిరాలు సంస్కృత కార్యక్రమాలు ప్రముఖ సందేశాలు భగత్ సింగ్ కలలు కన్న దేశం కోసం పోరాడుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకులు కొల్లూరు మల్లేష్, జీవికలపల్లి గణేష్, సిద్దుల కుమారస్వామి, వస్పరి బీరయ్య, ఎండి గుంశీ, ఎత్తరి యాదగిరి, ఆనంద్ ,వస్పరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ తోపా పంపిణి

**మోటకొండూర్, మార్చి 15, ప్రభాతవార్త:**



మండలంలోని కాటేపల్లిలో ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ను కాటేపల్లి గ్రామంలోనీ ముస్లిం కుటుంబాలు ఎండి రహీం, చాంద్ పాషా, జలీల్, మైబు లకు సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్ అందజేశారు వారికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లాల పుష్పలత వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పచ్చిమట్ల శ్రీనివాస్ మరియు వార్డ్ మెంబర్లు గంధమల్ల నర్సింహ, గంధమల్ల మధు మరియు స్వరూప శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ వల్లాల భీమేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు ఎమ్మె కోటేష్, అనంతుల సత్తిరెడ్డి, పచ్చిమట్ల మహేష్ ,బండి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**తుర్కపల్లి, మార్చి 15 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో బీసీ కాలనీలో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బానోతు బులి వీరన్న ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూర నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమలత సాయి మల్లేష్ ,వార్డు సభ్యులు శారద, భాస్కర్ నాను, కారోబార్ శ్రీశైలం యాదవ్ ,గ్రామస్తులు రాజు, శ్రీశైలం, కాశయ్య, కనకరాజు, పోశయ్య, ఐలేష్, కాశయ్య, మల్లయ్య పాల్గొన్నారు

## సింగారం సమస్యలు తీర్చాలని వినతి..



**రాజాపేట మార్చి 15 ప్రభాతవార్త :**

మండలంలోని సింగారం సమస్యలు తీర్చాలని సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను గ్రామస్తులు ఆదివారం కలిశారు. గ్రామంలోని కీలక అభివృద్ధి సమస్యలను వివరిస్తూ సర్పంచ్ కొండ ప్రమీల పండరి, వార్డు సభ్యులు వివరించారు. కల్వర్టులు, డ్రైనేజీ వ్యవస్థలు, సిసి రోడ్లకు



నిధులు మంజూరు చేయాలని కోరారు.రాజాపేట నుండి సింగారం వరకు రోడ్డు మరమ్మతులు, కొత్త పంచాయతీ కార్యాలయం, మహిళా భవనం నిర్మాణం, పాఠశాల సరిహద్దు గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. లావుని పట్టా భూములను పట్టాలుగా మార్చాలని, రెడ్డి చెరువు కాలువ ద్వారా నీటిని మళ్లించాలని కోరారు. అలాగే సింగారంకు యాదగిరిగుట్ట నుండి రాజపేటకు వచ్చే బస్సు మధ్యాహ్నం నడపాలని జగదేవ్పూర్,గజ్వేల్ వరకు బస్సులు నడపాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ను కోరారు. కరుణాకర్ రెడ్డి, బాల నర్సయ్య, కనకయ్య, మహేష్ ప్రభాకర్ పవన్ తదితరులు ఉన్నారు.

## నమిల ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేత.

**రాజాపేట మార్చి 15 ప్రభాతవార్త**



రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ..బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ల సహకారంతో ముస్లిం సోదరుల కుటుంబాలకు ఆదివారం రంజాన్ తోఫా కిట్ పంపిణీ జరిగింది ముస్లిం కుటుంబ సభ్యులు బీర్ల ఐలయ్య కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, సిద్దులు, కొలిపాక యాదగిరి, బత్తిని యాదగిరి, పాండు, లోకేష్, బిక్షపతి కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలు, గ్రీన్ ల్యాండ్ స్థలాలు కబ్జా అవుతుంటే ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుంటే అనేక సంవత్సరాల నుండి కనీస సౌకర్యాలు కల్పించే పరిస్థితులు కూడా లేవు దోమలు, పాములు, మంచినీటి సౌకర్యాలు, కరెంట్ సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటు జీవనం సాగిస్తున్నారన్నారు. అదే పెద్దలు పలుకుపడి డబ్బున్న వ్యక్తులు ప్రభుత్వ భూమిలో అంతస్తులమీద అంతస్తులు కడుతుంటే, వారి




దగ్గర ముడుపులు తీసుకొని అనుమతులు లేవని చెప్తూనే వారి అక్రమ నిర్మాణాలకు లోపాయికారంగా సహకారం చేస్తున్నారని అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో అధికారులకు ముడుపులు ఇచ్చి ప్రభుత్వ భూమిలో అంతస్తులమీద అంతస్తులు కట్టుకోవచ్చు అని మీకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా మేము చూసుకుంటాం అని కబ్జా దారులకు అధికారులు బరోసా ఇస్తున్నారని అన్నారు. గ్రీన్ ల్యాండ్ స్థలాలను కొంత మంది అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసుకొని కొనుగోలు అమ్మకాలకు పాల్పడుతున్నారని వారి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి పిర్యాదు చేసి గ్రీన్ ల్యాండ్ స్థలాలు కాపాడతామని అన్నారు. పట్టణంలో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిని వట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పై జిల్లా కలెక్టర్ తో పాటు దిదిలి లో పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు గ్రీన్ ల్యాండ్ స్థలాలు కబ్జా కాకుండా సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బెంబేలి మలహల్ రావు, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఇప్ప సతీశ్, వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులు హక్కులు సాధించాలి

**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

వినియోగదారులు హక్కులు సాధించాలని వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఆదివారం ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా వినియోగ దారుల సమాచార కేంద్రము కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో వినియోగదారులు హక్కులు సాధించాలి వ్యాపార మార్కెట్‌లో అవినీతి, అక్రమాలను అంతమొందించాలని నినాదాలు ఇస్తూ కరపత్రాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రసీదు ఉన్న ఏ వస్తువుకైనా ,సేవకైనా అన్యాయం,అసౌకర్యం జరిగితే ఒక్క పైసా ఖర్చు లేకుండా (5 లక్షల వరకూ)90 నుండి 150 రోజుల్లో ఖర్చులు వడ్డీతో సహా కన్స్యూమర్ కోర్టు (కమీషన్)లో పొందవచ్చునని అన్నారు. వస్తువులలో నకిలీలు,కల్తీలు, ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువ ఉన్నా, వస్తువులపై గడువు అయిపోయాక అమ్మినా,మరియు ఫ్రిజ్ లు, కూలర్ లు, ఏ సీ లు కొని వారంటీ,గ్యారంటీ సమయంలో పాడైతే అమ్మకం దారు పట్టించుకోకున్నా,అట్లే ఆసుపత్రి సేవల్లో,ప్రయాణ సౌకర్యాల్లో బస్సు,రైళ్లు,విమానాల్లో లోపం జరిగినా సినిమా హాల్ లలో లోపం,విద్యుత్ ,ఇన్సూరెన్సు లలో,ఎక్కడ అన్యాయం జరిగినా మన జిల్లా వినియోగదారుల కోర్టు లో కేసు ఆన్ లైన్లో గానీ స్వయంగా గాని ఫిర్యాదు చేస్తే 90 నుండి 150 రోజుల్లో మనకు జరిగిన నష్టం,అన్యాయానికి అసలుకు పరిహారం,ఖర్చులు,వడ్డీలు,మనకు మానసిక బాధకు అన్నీ కలిపి మనకు కన్స్యూమర్ కోర్టు



(కమీషన్ )ఇప్పిస్తుందని అన్నారు. తర్వాత జిల్లా వినియోగదారుల ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ఏ వస్తువు కొన్నా సేవలు పొందినా రసీదు తప్పని సరి తీసుకోవాలన్నారు. వినియోగదారుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1915 కు గాని,1800 11 1915 కూగాని వాట్సప్ 8800001915 కు గాని సలహాలకు ఫిర్యాదు చేయాలనుకుంటే వాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బోయిన వెంకటస్వామి, వెంకటా చారి,గణేష్,ఫిరోజ్ ఖాన్ కొమురయ్య సభ్యులు పాల్గొన్నారు.

## భోజనశాల షెడ్డు నిర్మాణం ఏర్పాటుకై భూమి పూజ

**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సింగరకొండ మధు శంకర్ ఆధ్వర్యంలో భక్తుల సురక్షిత ఏర్పాట్లలో భోజనశాల వసతి షెడ్డు ఏర్పాటుకై భూమి పూజ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. షెడ్డు దాతత దోమ కుంట్ల సదానందం సుమతి దంపతుల కూతురు అల్లుడు జూలూరి రాజేంద్రప్రసాద్ జ్యోతి ఆర్యన్ వారి కుటుంబ సభ్యులు సహకారంతో భోజనశాల షెడ్డు నిర్మాణంలో భూమి పూజలు నిర్వహించగా అర్చకులు గూడ రామకృష్ణ వేదమంత్రాలు చాలా పూజ నిర్వహణలో భూమి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ



ఆలయంలో మండల పూజ మహోత్సవాలు పండుగ పర్వదినాలలో జరుగు వేదిక ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు రావడం సంతోషంగా భావిస్తూ అనేక కార్యక్రమాలలో జరుగు మహా అన్నదాన ప్రసాద వితరణలో భక్తులకు సౌకర్యం అర్థం భోజనశాల షెడ్డు ఏర్పాటులో దాతలకు కృతజ్ఞత తెలియపరుస్తూ భక్తులు అధిక సంఖ్యలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదాపూర్ చంద్రశేఖరం, శ్రీరామ్ ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్, వాస్తు సమ్మయ్య, బండారుపల్లి చెంచారావు, వజినేపెల్లి వెంకటేశ్వర్లు, పిన్న రామనాథం, పాలకుర్తి శ్రీనివాస్, దొడ్డ వేణు, వజినేపెల్లి శ్రీనివాస్, కోమండ్ల భూపాల్ రావు, పబ్బా రమేష్, చిలువేరు వెంకటరాజ్యం, మిడిదొడ్డి బాబురావు, మదెనపల్లి సత్యనారాయణ, చేకిలం కృష్ణమూర్తి, శ్రీరాం కిరణ్, చింతల సాంబరెడ్డి గిరగాని సాంబయ్యగౌడ్, మల్యాల రాజు దొడ్డ వేణు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త**

అక్కల్‌చెడ గ్రామ శివారు హర్యానాయక్‌తండాలో ఆదివారం సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఈజీఎస్ నిధుల ద్వారా రోడ్డు మజూరి అయింది. అట్టి రోడ్డు పనులను కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అద్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాల్లో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ



పార్టీ అధ్యక్షుడు వ్రలి చేరంల రాజేందర్, బానోతు వీరన్న నాయక్, ఇస్లావత్ స్వరూప వీరు, బాదావత్ పెద్ద వేరు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక రామక్క, చందర్, తేజావత్ శివ, బాదావత్ బాలు, భూక్య రాజేందర్, భద్రు, భూక్య రవి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**చండూరు రూరల్,మార్చి15,ప్రభాతవార్త:**



చండూరు మండలంలో 5కోట్ల 73లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.మండలంలోని బోడంగిపర్తి గ్రామంతో 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి శంకుస్థాపన



కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా బంగారిగడ్డ గ్రామంలో కోటి 43లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి,నెర్మట గ్రామంలో 20లక్షల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఉపకేంద్ర భవనానికి వారు శంకుస్థాపన చేశారు.అనంతరం తిమ్మారెడ్డిగూడెం నుండి తుమ్మలపల్లి గ్రామం వరకు మూడు కోట్ల 90లక్షల రూపాయలతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ సత్యంతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ ఛైర్మన్ భూతరాజు దశరథ,కోడి వెంకన్న,మున్సిపల్ కౌన్సిలర్లు బుషిపాక వాసు,కలిమి కొండ పారిజాత జనార్ధన్,మాజీ ఎంపీటీసీ పల్లె వెంకన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చండూరు రూరల్,మార్చి15,ప్రభాతవార్త:**

చండూరు మండలం బంగారుగడ్డ గ్రామానికి చెందిన తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త బోయపల్లి రాములు కుమారుడి వివాహం జరుగగా,ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నూతన దంపతులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశీర్వదించారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

**చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త**

మండలంలోని పత్తినాయక్‌తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేపట్టారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన జాటోతు శాంతి రామ్‌చంద్‌కు నూతన గృహం మంజూరి అయింది. అట్టి పనులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ భూమి పూజ చేపట్టారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్ని రవినాయక్, గ్రామ ఉపసర్పంచ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, జాటోతు స్వామినాయక్, దారావత్ రాములు, లింగస్వామి, భద్రు, బీమ్లు, దయ్యాల రాజు, రమేష్, దామోదర్, దిలీప్, రఘు, ప్రసాద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి

**సూర్యాపేట టౌన్, మార్చి 15, ప్రభాతవార్త:**

వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించి వారి మన్ననలను పొందాలని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 31 వ వార్డు మాంగల్య షాపింగ్ మాల్ సమీపంలో 62వ మినిస్టర్ వైట్ షోరూంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీలతో అతిపెద్ద స్టోర్ గా మినిస్టర్ వైట్ అవతరించిందని అన్నారు. ఈ స్టోర్ ను సూర్యాపేటలో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. సూర్యాపేటలో ఈ స్టోర్ దినదిన అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సురేష్ రామ సుబ్రహ్మణ్యం,



మేనేజర్ వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, సంద్రపాటి విజయ్, కొనతం రాజేష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, లక్షాధి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారూఖ్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం

**జాజిరెడ్డిగూడెం మార్చి 15 (ప్రభాత వార్త):**



గాంధీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మరియు పలువురు గౌరవనీయ అతిథులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర



వేణుగోపాల్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నెరేళ్ల శారద, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ కమలాక్షి రాజన్న, మాజీ తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖ బోయలపల్లి మాట్లాడుతూ ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ మరింత బలపడుతుందని, రాష్ట్రంలోని మహిళల హక్కులు మరియు సాధికారత కోసం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ డా. రేఖ బోయలపల్లి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణకు అభినందనలు తెలిపారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్యాపేట టౌన్, మార్చి 15, ప్రభాతవార్త:**




గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి శిక్షణను అందించి సర్టిఫికెట్లను అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వెంకన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని లక్షీ ్మ గార్డెన్స్ లో తెలంగాణ ఆర్ఎంపి అండ్ పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా 13వ మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆర్ఎంపి, పిఎంపిలను తిరిగి కమ్యూనిటీ పారామెడిక్ గా గుర్తించి శిక్షణ ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మహాసభ ద్వారా ఆడపిల్లలను రక్షి ద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అనే నినాదం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అర్హత గల గ్రామీణ వైద్యులకు పారామెడికల్ శిక్షణను అందించేందుకు సంఘం తరఫున కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజా విప్లవ గాయని విమలక్క, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తూనే ఆర్ఎంపి, పిఎంపీల సేవలు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కోశాధికారి ఎండి గఫార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సత్యనారాయణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాచారి, నీలాద్రి గ్రూప్ ఆఫ్ చైర్మన్ పీసాటి జితేందర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం సత్యనారాయణ రెడ్డి, స్పర్శ అధ్యయన కేంద్రం కాకి భాస్కర్ రెడ్డి, అపెక్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కుంభం భాస్కర్ రెడ్డి, అడ్వకేట్ జూపల్లి సాయికృష్ణ, కె.శ్రీనివాస్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుప్పల లక్షీ ్మనరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్, జిల్లా సహాధ్యక్షులు షేక్ రహమతుల్లా, కోశాధికారి జెర్రిపోతుల లక్ష ్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగే, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూకంటి రాజబాబు రెడ్డి, పప్పుల వెంకన్న, సరికొండ నాగరాజు, చింతకింది సోమనారాయణ, సాయి మారుతి హాస్పిటల్ డైరెక్టర్ షేక్ రఫీ, ఆర్ఎంపీలు, పీఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**పరకాల మార్చి 15 (ప్రభాతవార్త )**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పరకాల మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చందుపట్ల రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనంతో పాటు కమిషన్ పెంచుతామని, డీలర్లతో పాటు కుటుంబ సభ్యులకు ఆరోగ్య శ్రీ కార్డులు, అర్హులైన వారికి ఇండ్లమంజూరు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చడంతో రాష్ట్ర వ్యాప్తంగా మెజార్టీ రేషన్ డీలర్ల కాంగ్రెస్ గెలుపుకు అహర్నిశల్ శ్రమించారని తెలిపారు. అలాగే డీలర్లు చనిపోతే అంత్యక్రియలకు రూ 30వేల తక్షణ సహాయం అందించాలని రాజేందర్ రెడ్డి కోరారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగడిచినప్పటికి హామీలు అమలులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ డీలర్లకు రేషన్ షాపుల నిర్వాహణ తలకు మించిన భారమైనప్పటికి ప్రభుత్వం గౌరవ వేతనంతో పాటు పలు సౌకర్యాలు కల్పిస్తుందన్న ఆశతో కష్టనష్టాలను భరించి ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా రేషన్ ను వినియోగదారులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని కోరారు.

## ఘనంగా ఫాదర్ కొలంబో 100వ జయంతి వేడుకలు-

**ధర్మసాగర్, మార్చి 15 (ప్రభాతవార్త):**

పేదల తండ్రి ప్రముఖ సేవామూర్తి ఫాదర్ కొలంబో 100వ జయంతి వేడుకలు కరుణాపురంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫాదర్ కొలంబో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారకరుణాపురం సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్, పెద్దపెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, ధర్మాపురం సర్పంచ్ బొమ్మినేని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎం ఎగ్స్ ట్రేడర్స్ ప్రారంభించిన యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేల్పుల

**జాజిరెడ్డిగూడెం మార్చి 15 (ప్రభాత వార్త):**



అర్వపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు సాయిని మనోహర్ ఎస్ఎం ఎగ్స్ ట్రేడర్స్ ను యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ ముదిరాజ్ ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు సాయిని ఉప్పలయ్య, సాయిని మాదవ్, సాయిని చంద్రశేఖర్, మేకల నాగరాజు, విజయ్, విక్రమ్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో భక్తుల రద్దీ

**జాజిరెడ్డిగూడెం మార్చి 15 (ప్రభాత వార్త):**



అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా సౌర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజిత, జనార్ధన్, గణపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సూర్యాపేట పట్టణం లో హోటల్స్, మిర్చి బండ్లు, ఇడ్లి బండ్లు , టీ స్టాల్స్ బంద్

**సూర్యాపేట టౌన్, మార్చి 03, ప్రభాతవార్త:**



పట్టణంలోని అన్ని రకాల హోటల్స్ , మిర్చి బండ్లు, ఇడ్లి బండ్లు, టీ స్టాల్స్, కర్రి పాయింట్లు సోమవారం నాడు జరిగే బంద్ లో పాల్గొంటున్నాయని సూర్యాపేట పట్టణ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్, పెట్టి వెండర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు బిల్లకంటి జానకి రాం ( బ్లూసి జాని) అన్నారు. జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పశ్చిమాసియాలో యుద్ధం మూలంగా సూర్యాపేట పట్టణంలో కమర్షియల్ గ్యాస్ దొరకడం లేదని అంతేకాకుండా అధికారులు హోటల్స్ పై దాడులు చేస్తున్నారని తాము హోటల్స్ నడపలేని పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. సూర్యాపేట పట్టణం లోని 150 హోటల్స్ లో 1500మంది పని చేస్తున్నారని, ప్రస్తుత పరిస్థితులలో వారికి ఉపాధి పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తమకు కమర్షియల్ గ్యాస్ సప్లై చేయాలని, హోటల్స్ పై దాడులు నిలిపివేయాలని వారు తెలిపారు. సోమవారం నాడు జరిగే బంద్ లో టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్ తో పాటు అందరు యజమాలు కూడా పాల్గొంటున్నారని వారు అన్నారు. ఈ సమావేశంలో హోటల్ యజమానులు మేడి పవన్, విశాల్, రమేష్, మొరిశెట్టి రాము, బొక్క శ్రీనివాస్, హరిప్రసాద్, ప్రవీణ్, రజనీకాంత్ , గాలి ప్రభాకర్, టి నరేష్, బత్తుల చిన్ని, రవ్వ సాంబయ్య, ఆదిత్య, లక్ష ్మణ్ తదితరులు పాల్గొన్నారు